

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 12 ఆగస్టు 2025



## పీజీఆర్ఎస్‌కు 1500 అర్జీలు

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్



- పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్
- ప్రజా సమస్యలు పరిష్కార వేదికకు వచ్చు ప్రతి అర్జీకి న్యాయం జరిగేలా పరిష్కారం చేయాలి
- ఏం ఎల్ ఏ బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ అతిధి భవనంలో నిర్వహించిన ప్రజా సమ స్యలు పరిష్కార వేదిక లో ఆర్జిదా రులు నుండి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీకాళ హస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి ఏం. బానుప్రకాష్ రెడ్డిలతో కలసి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ స్వీకరించారు. ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్ర మంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్ప దంతో వ్యవహరించాలని మిగతా 5

## పీజీఆర్ఎస్ అర్జీలను వెంటనే పరిష్కరించాలి



చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజలతో వినతులు స్వీకరిస్తున్న జిల్లా అధికారులు

చిత్తూరు జిల్లా పులిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సమిత్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.

వివరాలు 6లో..



## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుదాం

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ 5లో..



## ముగిసిన కేంద్ర బృందం పర్యటన

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ అమలు చేస్తున్న పథకాల పర్యవేక్షణ నిమిత్తం శుక్రవారం పెద్దపంజాణి మండలానికి విచ్చేసిన కేంద్ర బృందం పర్యటన ఆదివారం ముగిసిందని ఇంచార్జ్ ఎంపీడీఓ శారదా దేవి తెలిపారు. కేంద్ర గ్రామీణభివృద్ధి శాఖ హౌసింగ్ అవాస్ యోజన, గ్రామపంచాయతీ 15 ఆర్థిక సంఘం నిదులు, సామాజిక భద్రత పింఛన్లు, స్వామిత్వ కార్యక్రమాల అమలును వీరప్పల్లి గ్రామంలో కేంద్ర బృంద అధికారి మనిగండన్ సహాయ అధికారి ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి కేంద్ర బృందం మిగతా 5లో..


సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక www.suryaa.com

నిజాన్ని నిర్భయంగా నిరంతరం ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ.. దినదినాభివృద్ధి చెందుతూ.. 18 వసంతాలు పూర్తి చేసుకొని 19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు..

మీ..

penver PRODUCTS LIMITED



పున్నపువారిపాలెం, ఓడూరు, చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా

# ఘనంగా కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

## ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : టిటిడి డీఈఓ వెంకట సునీల్ పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థిని విద్యను కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి తాము ఎంచుకున్న రంగంలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని టిటిడి డీఈవో వెంకట సునీల్ పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 74వ కళాశాల వ్యవస్థాపక దినోత్స వాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అధ్యాపకులు విద్యార్థిను లను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని, అప్పుడే దేశాభివృద్ధి తరగతిగది నుంచే ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థినులు గురువులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని ఆచరణలో పెట్టాలన్నారు. కేవలం మార్కుల కోసం చదవకుండా మంచి ప్రవర్తనతో మెల గాలన్నారు. తెలివితో పాటు, మానవీయ విలువలు, ఆధ్యాత్మికతను కలిగినప్పుడే విద్యార్థి దశ ఉన్నత లక్ష్యాల వైపు వెలుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపల్ టి నారాయణమ్మ మాట్లా డుతూ 1952 ఆగస్టు 11వ తేదీన శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాలను స్థాపించారన్నారు. అప్పటి టీటీడీ ఈఓ చెలికాని అన్నరావు కృషి ఫలితంగా రాయలసీమలోని ఆడపిల్లలు విద్యనభ్యసించడానికి వీలుగా ఎస్పీడబ్ల్యూ కళాశాలను నెలకొల్పారన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలని, చేయాలనుకున్న పనికి ఎన్ని విమర్శలు ఎదురైనా అంకిత భావంతో, పూర్తి విశ్వాసంతో చేసినట్లయితే విజయం వరిస్తుందని తెలియజేశారు. కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థినులు దేశ, అంతర్జాతీయ స్థాయిలో పలు హోదాలలో రాణిస్తుండటం కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ, విశ్రాంత ఫిలాసఫీ విభాగాధిపతి డాక్టర్ రుక్మిణమ్మ, విశ్రాంత జువాలజీ విభాగాధిపతి డాక్టర్ నిగార్, స్టూడెంట్ కౌన్సిల్ ఇంచార్జ్ డాక్టర్ జ్యోతి, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకులకు కేటాయించాలి



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** బోయకొండ దేవస్థానం చైర్మన్ పదవి వాల్మీకులకు కేటాయిం చాలని వాల్మీకి మహాసేన వ్యవస్థాపకులు ముత్తారాశి హరికృష్ణ ఆధ్వర్యంలో బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు అమ్మవారికి వినతి పత్రం సమర్పించారు. పాలకులు వాళ్ల స్వార్థం కోసం వాల్మీకుల కు బోయకొండ చైర్మన్ పదవిని ఇస్తాం అంటున్నారే తప్ప ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. బోయల ఆరాధ్య దైవమైన బోయకొండ చైర్మన్ పదవిని వాల్మీకి బోయ తలారి కులాల వారికి ఇవ్వాలని వాల్మీకి మహాసేన డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో ఉద్యమాలు, ధర్నాలు, చేసి అయినా సరే చైర్మన్ పదవిని దక్కించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహాసేన రాష్ట్ర వ్యవస్థాపకులు ముత్తారాశి హరికృష్ణ మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అన్నమయ్య జిల్లా డాక్టర్ దేవరెంటి సుధాకర్, వాల్మీకి మహాసేన నాయకులు చంగల్ రాయుడు, మిద్దింటి రవి కిషోర్, బొంత శ్రీనివాసులు, బొంత గోపాల్, చిప్పిలి చినరాయుడు, లింగ చలపతి, నాని, సుదర్శన్, అంజి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## కరాటేలో నేషనల్‌కు పుంగనూరు విద్యార్థుల ఎంపిక

**పుంగనూరు, మేజర్ న్యూస్:** తిరుపతిలోని గంధమనేని శివయ్య కృష్ణ రెడ్డి భవన్ లో ఆదివారం జరిగిన 5వ ఆంధ్రా ప్రదేశ్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ 2025నేషనల్ సెలక్షన్స్ కు పుంగనూరు పట్టణానికి చెందిన మహేష్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు పాల్గొని కట్ట కుమ్మితే విభాగంలో లో గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ సాధించిన కిరణ్ కుమార్ ,పవిత్ర,లహరి, ఫాతిమా, సుదీప్ ,సాయి విష్ణు, జ్ఞాన వికాస్, తులసీ కృష్ణ హర్యానాలో జరిగే నేషనల్ సెలక్షన్ కు ఎంపికయ్యారు ఎంపికైన విద్యార్థుల కు చిత్తూరు జిల్లా కరాటి అసోసియేషన్ అధ్యక్షులు, మహేష్ మార్షల్ ఆర్ట్స్ రెడ్డి మహేష్ అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి మృతిపై పలువురు దిగ్భ్రాంతి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి ఓ ప్రైవేట్ హాస్పిటల్లో సోమవారం సాయంత్రం 6 గంటలకు మృతి చెందడం అత్యంత బాధాకరమని శ్రీకాళహస్తి నియోజకవర్గం పలువురు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, కాంగ్రెస్, వైయస్సార్ పార్టీ, తెలుగుదేశం, బిజెపి, సిపిఐ సిపిఎం నాయకులు సంతాపం తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి అని.. అటువంటి మంచి వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు ఆయన మృతి పట్ల తీవ్ర మనోవేదనకు గురయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారనీ.. నియోజకవర్గంలోనీ ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.



## మిథున్ రెడ్డి విడుదల కావాలని 1116 కొబ్బరికాయలు కొట్టి వేడుకలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆల యం వద్ద ఆ పార్టీ నాయకులు 1116 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారిని మొక్కు కున్నారు. ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ప్రసం గిస్తూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అన్యాయంగా జైలు పాలు చేశారని ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిపై ఇలాంటి చర్యలు చేపట్టడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. అనంతరం బోయకొండ గంగమ్మకు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయకొండ మాజీ చైర్మన్ మిద్దిన్టి శంకర్ నారాయణ, సుబ్రహ్మణ్యం రాజు, పాల ఏకిల రాష్ట్ర మాజీ సభ్యుడు లడ్డు రమణ, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ షంషీర్, ఓబుల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సుగాలి మిట్టలో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ లో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో సోమవారం డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు5 సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు సరైన సమయంలో వేసు కోవాలని, బి పి చక్కెర వ్యాధిగ్రస్థునులు పరీక్షించి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నాన్సీ, ఏఎన్ఎం రెడ్డమ్మ ,ఆశా వర్కర్లు, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణంలో రూ 1.90 లక్షల నగదు చోరీ

### రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు





**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ మద్యం దుకాణంలో నగదు, మద్యం చోరీకి గురైనట్లు రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సూపర్వైజర్ వెంకట సాయి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... ఫజులు పేట సమీపంలో ఉన్న ఎస్.వి మద్యం షాపులో ఆదివారం రాత్రి 10:30 వరకు తాము ఉన్నామని తెలిపారు. అయితే రాత్రి 1 గంట సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గోడకు రంధ్రం వేసి చోరీకి పాల్పడ్డారని తెలిపారు. మద్యం షాపులో ఉన్న లాకరులో రూ.1లక్ష 90 వేల రూపాయల నగదు, అలాగే రూ.9 వేలు విలువ చేసే మూడు మద్యం బాటిళ్లను చోరీ చేశారని తెలిపారు. రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ సుబ్బారెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.



# చేనేతను ఆదరించి నేతన్నను ప్రోత్సహిద్దాం..విసి ఉమ పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చేనేత రంగాన్ని కాపాడుతూ కార్మికుల ఉత్పత్తులను వినియోగిస్తూ చేనేతను ఆదరించి నేతన్నను ప్రోత్సహిద్దామని మహిళ వర్సిటీ విసి ఉమ పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్క రించుకొని, పిఎం ఉచ్చతర్ శిక్ష అభియాన్ ఆర్థిక సౌజన్యంతో మహిళా వర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ బయోసైడ్స్ అండ్ సెరికల్చర్ ఆధ్వర్యంలో వెంకటగిరి హ్యాండ్లూమ్ వీవ్స్ అంశంపై శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ విసి ప్రొఫెసర్ ఉమ హాజరై ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను మరో అతిథి ఏపీ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధర్ తో కలసి ప్రారంభించారు. విసి మాట్లాడుతూ చేనేత రంగ ప్రాముఖ్యతను సాంప్రదాయాన్ని కాపాడాల్సిన అవ సరం ఎంతైనా ఉందని, చేనేత కార్మికుల ఉత్పత్తులను వినియోగించాల్సిన ఆవ శ్యకతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వర్సిటీలో సిబ్బంది ప్రతినెల ఏడవ తేదీ విధిగా చేనేతర వస్త్రాలను ధరించేలా ప్రతిపాదించారు. అలాగే చేనేత కు టుంబాలకు సంబంధించిన అమ్మాయిలను మహిళ వర్షితిలో ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో అతిథి శ్రీరామదాసు గంగాధర్ మాట్లాడుతూ నేతన్నలకు అనేక విధాలుగా అప్పన్న హస్తం అందిస్తున్న చేనేత కార్మికుల ఆధునిక డిజైన్లు, యంత్రాలు, ఆధిపత్యం, మార్కెట్లో పోటీ వంటి సవాళ్లు కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నా రని తెలిపారు. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రో.రజని మాట్లాడుతూ చేనేత అనేది మన దేశ సాంస్కృతిక వారసత్వంలో ఒక భాగం అని, ఇది ఒక సృజనాత్మకమైన కళ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన సంతకబీర్, ఇతర జాతీయ అవార్డు అందుకున్న వెంకటగిరికి అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ అధికారి రమేష్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లెక్చరర్ గిరిధర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ టాటా ట్రస్ట్ మస్తాన్, పి.యం ఉషా కోఆర్డినేటర్ ప్రో.వాణి, ప్రొఫెసర్ సుజాత, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన జిల్లా కార్యదర్శి కొట్లేసాయి



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ కోడూరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ పీఏసీ అధ్యక్షులు నాదెండ్ల మనోహార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్లేసాయి నాదెండ్ల మనోహార్ ని మర్యాదపూర్వకంగా కలిసి, పార్టీ కార్యకలాపాలు స్థానిక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గరికపాటి చంద్ర చిరంజీవి,మహిళా నాయకురాలు కవిత, లీలాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్డుపై గుంతలు



రొంపిచెర్ల, మేజర్‌న్యూస్: మదనపల్లి- తిరుపతి జాతీయ రహదారిలోని రొంపిచెర్ల మండలం బండకింద పల్లె వద్ద హైవే రోడ్డు గుంతలు పడింది. రోడ్డు మీద గత రెండు నెలలుగా పూర్తి స్థాయిలో వాహనాలు తిరుగుతున్నాయి. అలాగే నేషనల్ హైవే రోడ్డు రంగంపేట వరకు పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయలేదు. అయితే బండకింద పల్లె హైవే రోడ్డు అప్పుడే గుంతలు పడటం పై రోడ్డు నాణ్యత పై ప్రజలు చర్చించుకుంటున్నారు. హైవే లో అతి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనదారులు గుంతలో పడి అదుపు తప్పి కింద పడే ప్రమాదం ఉందని భయాందోళన చెందుతున్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని హైవేలో పడిన గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

## కుట్టు మిషన్ పంపిణీ

గూడూరు, మేజర్‌న్యూస్: కుటుంబ పోషణ కూడ ఇబ్బంది కరంగా ఉన్నట్లు పార్టీ నాయకుల సమాచారంతో తెల్సుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆపన్న హస్తం అందించారు. సోమవారం మధ్యాహ్నం ఆ మహిళకు కుట్టు మిషన్ స్వంత నిధులతో కుట్టు మిషన్‌ను తన నివాసం వద్ద అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిల్లకూరు మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, బిజెపి నాయకులు మనోజ్‌కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని పూజలు




పుంగనూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆరడిగుంట పంచాయతీ కురప్పల్లిలో వెలసిన మసేమ్మ ఆలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వెంటనే బెయిల్ రావాలని 101 టెంకాయలు కొట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు. అక్రమ కేసుల నుంచి ఎంపీ త్వరగా బయటపడాలని అమ్మవా రిని ప్రార్థించామని తెలిపారు. పూజ కార్యక్రమంలో ఎంపీపీ అకిసాని భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి చెంగారెడ్డి, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి, జయరామిరెడ్డి, రాగన్నపల్లి బాబు రెడ్డి మండల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లంపల్లె ప్రాజెక్టు ముంపు భూములకు నష్టపరిహారం చెల్లించాలని వినతి



రొంపిచెర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గానుగచింత గ్రామపంచాయతీ చల్లంపల్లె ప్రాజెక్టు ముంపు భూములకు నష్టపరిహారం మంజూరు చేయాలని రైతులు కలెక్టర్ సుమిత్ కుమార్ ను కోరారు. పులిచెర్ల మండలంలో జరిగిన జిల్లా స్థాయి గ్రీవెన్స్ డేలో రైతుల వెళ్లి వారి గోడును తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 2007 - 2008 సంవత్సరంలో ప్రాజెక్టు నిర్మాణానికి రైతుల దగ్గర ప్రభుత్వం భూమిని సేకరించిందన్నారు. 170 మంది రైతులకు సంబంధించిన 210 ఎకరాల భూమి తీసుకున్నారని అన్నారు. అప్పట్లో ప్రభుత్వం ఎకరాకు రూ.5.50 లక్షల నష్ట పరిహారం మంజూరు చేస్తుందన్నారు. అయితే అప్పటి నుండి ఇప్పటి వరకు నష్టపరిహారం మంజూరు చేయలేదని వాపోయారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చల్లంపల్లె ప్రాజెక్టు ముంపు భూములకు నష్టపరిహారం ను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించాలని రైతులు కోరారు.

## కృష్ణ జన్మాష్టమి వేడుకలకి ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్‌కి ఆహ్వానం



కుప్పం, మేజర్‌న్యూస్: శ్రీశ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులు తో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుప్పం ప్యాలెస్ రోడ్ లోని జమీందార్ బంగళా వద్ద ఆగస్టు 16 వ తేదీ నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమై 21 వ తేదీన ఊరు ఎరిగింపు కార్యక్రమంకు సంబంధించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను ప్రభుత్వ విప్ , ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ని ఉత్సవ కమిటీ సభ్యులందరూ కలసి ముఖ్య అతిథిగా విచ్చేయమని ఆయనను ఆహ్వానించారు.(16 వ తేదీ కృష్ణాష్టమి వేడుకలు 5 రోజులు పాటు ఉంటుంది చివరి గా 21 వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు లో ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది) అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి - ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణ గారు ప్రకాష్, కృష్ణారెడ్డి, శరవణ, రాజ్ కుమార్, కృష్ణమూర్తి, ఇందిరా, వెంకటలక్ష్మి, పూజ, మైత్రిలు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాత ప్రభుత్వం.. 15 నుంచే స్త్రీ శక్తి

### - జిల్లాపై ఆశాభావం ..ఎమ్మెల్యే పాశం



గూడూరు , మేజర్‌న్యూస్: ప్రభుత్వం మహిళల కోసం అన్ని విధాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బనిగీసాహెబ్ పేటలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రాలపై ఎంఎల్‌ఏ ప్రజలకు వివరించారు. ఈనెల 15 నుంచి ఆర్టీసి బస్‌లలో ఉచిత ప్రయాణానికి అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. గూడూరు కేంద్రంగా జిల్లా ఏర్పాటు తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి సంక్షేమంపై డోర్ టూ డోర్ ప్రచారం లో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల గురించి ప్రజలకు వివరిస్తూ సుపరిపాలన కరపత్రం అందించారు. పట్టణంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదు అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకంను కూటమి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్ట అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచు రామయ్య, దువ్వూరు రవీంద్రారెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటున్న నిరుపేదలకే హక్కులు కల్పించాలి

### - సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



గూడూరు, మేజర్‌న్యూస్: దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న నిరుపేద దళితులకే హక్కులు కల్పించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం నక్కలకాలువ కండ్రిగ భూములను స్థానిక నాయకులతో కలసి నారాయణ పరిశీలించారు. చిల్లకూరు మండల పరిధిలోని నెలబల్లి-రెట్టపల్లి గ్రామ పంచాయతీ, కడివేడు రెవెన్యూలోని నక్కలకాలువ కండ్రిగలో గత 22 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను వారికే కట్టబెట్టాలని కోరారు. రెవిన్యూ అధికారులు ఎపిఐఐసి పేరుతో కుంటి సాకులు చూపకుండా పట్టాలు ఇవ్వాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డిమాండ్ చేసారు. నిరుపేద దళితులకు ప్రభుత్వ మిగులు భూములను ఇవ్వాలని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. తిరుపతి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ నాన్ బెయిల్ కేసులు, 107 కేసులు పెట్టినప్పటికీ వాటిని ఎదుర్కొంటూ భూములను ఇప్పటికీ సాగుచేసుకుంటున్న నిరుపేద దళితులకు అండగా ఉంటున్నామని రాజీ లేని పోరాటం చేస్తున్న విషయం గుర్తు చేసారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా పంటలు పండించిన విషయం గమనించాలన్నారు. సర్వే నంబరు 1-23 వరకూ పెల్లేటి వెంకట క్రిష్ణారెడ్డి, పెల్లేటి శకుంతలమ్మ పట్టాదారులు , ప్రభుత్వం పరం చేసిన సీలింగ్ భూములని తెలిపారు. వీటిలో కొంతభాగం నకిలీ పత్రాలను సృష్టించి పాసు బుక్కులను పొంది ఉన్నారని, ఆ విషయం రెవిన్యూ అధికారులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, ఏఐటియుసి నాయకులు సివిఆర్ కుమార్, నారాయణ, చిల్లకూరు. మండల కార్యదర్శి రమేష్, సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసమూర్తి, రైతులు బాలిపాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ నిర్మాణం పనులు వెంటనే ఆపేయాలి

- అనుమతులు లేకుండా అక్రమంగా పౌల్ట్రీ నిర్మాణం
- పరిశ్రమ యాజమాన్యంపై మండిపడ్డ టీడీపీ నాయకులు
- గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన తెలుగు తమ్ముళ్లు



పెళ్లకూరు, మేజర్ న్యూస్: మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న మన్నే ముత్తూరు చెరువు భూములను ఆక్రమించి ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడుతున్న పౌల్ట్రీ నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలని చిల్లకూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దువ్వూరు రాకేష్ రెడ్డి అన్నారు.సోమవారం నాడు పెళ్లకూరు లోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 34 -2 లో 0.70 ఎకరాలు, సర్వే నంబర్ 43-4లో 1 ఎకరం మొత్తం1.70 ఎకరాలు చెరువు భూములను ఆక్రమించి పౌల్ట్రీ నిర్మాణం చేస్తున్నట్లు ఆరోపించారు. అదేవిధంగా మరో మూడు ఎకరాలు చెరువు భూములను కూడా ఆక్రమించినట్లు ఆరోపించారు. నీటిపారుదల శాఖ నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అక్రమంగా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు. చెరువులో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు వల్ల సాగునీటి సరఫరాకు ఇబ్బందులని వెల్లడించారు. చిల్లకూరు, వడ్డీ పాలెం గ్రామాలకు అత్యంత సమీపంలో పౌల్ట్రీ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో గాలి, నీటి కాలుష్యం ఏర్పడి మూగజీవాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా చెరువుకు అడ్డంగా ఏర్పాటు చేసిన అక్రమ గ్రావెల్ రోడ్డు నిర్మాణం, అనుమతులు లేకుండా చేపడుతున్న పౌల్ట్రీ నిర్మాణం, పౌల్ట్రీ నిర్మాణం కోసం చెరువు భూములు ఆక్రమణ, పౌల్ట్రీ నిర్మాణం కోసం వ్యవసాయ భూములు మధ్య ఎత్తును పెంచడం, పౌల్ట్రీ లెవలింగ్ పనుల కోసం యంత్రాలతో చెరువులో మట్టి త్రవ్వకాలు తదితర అంశాలపై సోమవారం నాడు గ్రీవెన్స్ డే సందర్భంగా స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ హరికృష్ణ కు అర్జీని దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనికట్టు మాజీ చైర్మన్ పేరం పేరం రమేష్ నాయుడు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి, నాయకులు దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, శిరసనంభేటి చైతన్య కృష్ణా రెడ్డి, నర్రావుల లోకేష్ నాయుడు, మునేష్ తదితరులు ఉన్నారు.

## సాంప్రదాయ ఆధునికతల అల్లిక శాన్విక

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: సంప్రదాయ ఆధునికతల అల్లిక శాన్విక అని, దిని ద్వారా విద్యార్థినులకు స్వయంఉపాధి అవకాశాలను సృష్టించుకునే ఆలోచన రేకెత్తించడానికి ఇలాంటి వినూత్న స్టార్టప్ లు మార్గదర్శకమవుతాయని విసి ఉమ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని బయోసైన్స్ అండ్ సెరికల్చర్, హోమ్ సైన్స్, విమెన్స్ స్టడీస్ విభాగాలకు చెందిన అధ్యాపకులు స్థాపించిన శాన్విక డివైన్ సిల్క్స్ అండ్ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ను, ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ కళలను సంరక్షిస్తూ, సృజనాత్మకతతో కూడిన పారిశ్రామికతకు ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో ఈ ఉత్పత్తులు, ఆకర్షణతో పాటు పర్యావరణహితమైనవి కనుక, ఆత్మీయులకు, అతిథులకూ మరపురాని బహుమతులుగా అందించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా స్టార్టప్ వ్యవస్థాపకులను అభినందిస్తూ, దీనిద్వారా చేనేత వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, విశ్వవిద్యాలయం వీరి ఎదుగుదలకు అవసరమైన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. స్టార్టప్ డైరెక్టర్లు ప్రొ.సుజాత, ప్రొ.సావిత్రి, ప్రొ.రజని, ప్రో.విజయ కుమారి, డా.పి.నీరజలు సాంప్రదాయ ఆధునికతల కలయికే శాన్విక అన్నారు. ఈ సంస్థ లాభాపేక్షతో కాకుండా భారతీయ సంప్రదాయ కళలకు జీవం పోసే ప్రయత్నంఅని చెప్పారు. ఆఫ్‌లైన్ తో పాటు, ఆన్‌లైన్ లో కూడా అందుబాటులోకి రానున్న ఈ ఉత్పత్తులు తక్కువ ధర, మన్నిక, నాణ్యత, విశిష్టతతో వినియోగదారులను ఆకర్షించనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# కేంద్ర స్థాయిలో బీసీల సంఖ్యా శాతం తేల్చండి

**అన్ని రంగాలలో బీసీలకు సముచిత న్యాయం కల్పించండి**

**మహిళలకు 33.3% రిజర్వేషన్ను అమలుపరచండి**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమలత డిమాండ్**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** దేశంలో అన్ని కులాలకు కుల గణన జరుగుతోందని అయితే దేశవ్యాప్తంగా అత్య ధిక శాతం అంటే 56% పైగా ఉన్న బీసీల జనగణ మాత్రం జరగడంలేదని దీనిని తక్షణం అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యా లయంలో ఆ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి పలువురు బీసీ నాయకులు ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికలను విడుదల చేశారు. హలో బీసీ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఉద్దేశించి షణ్ముగం మాట్లా డుతూ చట్టసభల్లో, ఇతర అన్ని రంగాలలో అత్యధిక శాతం బీసీలు కలిగి ఉన్నారని అయితే వారికి ఏ రంగం లోనూ సామాజిక న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్రాల లోనే కాకుండా దేశవ్యాప్తంగా జనాభాలో అత్యధిక శాతం అంటే 56%పైగా బీసీలు కలిగి ఉన్నారన్నారు. అయితే వారి కులగణన ప్రకారం వారికి రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం అమలు పరచడం లేదన్నారు. పదుల శాతంలో ఉన్న కులాలకు కులగణన చేపట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక శాతం ఉన్న బీసీలలో ఎందుకు కులగన చేపట్టడం లేదని ప్రశ్నించారు. కుల గణన చేపడితే బీసీల సత్తా తెలిసిపోతుందని భయపడి దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో బీసీలకు సంబంధించి కులగణన చేపట్టడం లేదన్నారు. తద్వారా బీసీలకు దేశ వ్యాప్తంగా అన్యాయం జరుగుతోందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18, 19వ తేదీలలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్‌మంతర్ నందు ధర్నా కార్యక్రమం అదేవిధంగా ఢిల్లీ ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ ఆడిటోరియంలో జాతీయస్థాయి సెమినార్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో ఆంధ్ర రాష్ట్రం నుండి 2000 మంది బీసీ నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొంటున్నారన్నారు. అదేవిధంగా 6మంది కేంద్ర మంత్రులు 22మంది పార్లమెంటు సభ్యు లు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బీసీలకు సంబంధించి చట్టసభల్లో



రాజకీయ రిజర్వేషన్‌తో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు అంటే మహిళలకు 33.3% రిజర్వే షన్ కల్పించాలని కేంద్రమంత్రి మండలిలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అదేవిధంగా దేశ వ్యాప్తంగా వెనుకబడిన వర్గాల జనాభా లెక్కలు సత్వరం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షు లు పూసల రవి చిత్తూరు జిల్లా బీసీసంక్షేమ సంఘం అధ్యక్షులు పి.బి.ప్రసన్నకుమార్ తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అమర్నాథ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి హేమావతి, చిత్తూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కొండా రామారావు, పలువురు బీసీనాయకులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.20లక్షలు విరాళం

తిరుమల, మేజర్‌న్యూస్: బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.వి.ఎల్.నరసింహరాజు అనే భక్తుడు సోమవారం టీటీడీ



ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీప్రాణదాన ట్రస్టుకు రూ.10లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత ప్రతినిధి మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈఓ కార్యాలయంలో అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

## మంత్రి నాదెండ్లకు పసుపులేటి ఘనస్వాగతం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. కోడూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారాని కి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన బయలుదేరి కోడూరుకు వెళ్లారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని సభను విజయవంతం చేద్దాం

**జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్



పిలుపునిచ్చారు. స్థానిక ఓ ప్రవేట్ హెూటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, దేవునిగడప, కడప నుండి ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త పర్యటన తొలిదశ పూర్తి చేసుకుని, మంగళవారం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత వెలసిన ఆధ్యాత్మిక నగరం తిరుపతికి విచ్చేస్తున్న సందర్భంగా ఘనమైన, అపూర్వమైన స్వాగతం పలికేందుకు ప్రతి కార్యకర్త తరలి రావాలిని జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ప్రతి బిజెపి కార్యకర్తను ప్రజా ప్రతినిధిగా తయారుచేయాలని కమల దళపతి మాధవ్ సంకల్పయాత్రనే సారథ్యం అనే బిజెపి జిల్లా అధ్యక్షులు తెలిపారు. అనంతరం కోలా ఆనంద మాట్లాడుతూ మాధవ్ అంటే సంఘ పరివార్ చెక్కిన శిల్పం. బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హెూదాలో పార్టీ బలోపేతానికి జిల్లాలో పార్టీ విస్తరణకు రాష్ట్ర అధ్యక్షుడు కృషి చేస్తున్నాడు. అనంతరం వరప్రసాద్ మాట్లా డుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని మరింత పెంపొందించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ పర్యటన విజయవంతం చేయాలని నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు. మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో 5ఏళ్ళలో జరిగిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని పునర్మించేందు కు కమల దళపతి మాధవ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో 11సంవత్సరంలో మన తిరుపతి జిల్లా మౌళిక స్వరూపాన్ని మార్చి వేసిన ప్రగతి బలంతో ప్రతి ఇంటికి బిజెపి జెండాను, అభివృద్ధి అజెండాను తీసుకెళ్లేందుకు కమలనాథుల సారథ్యం. మన తిరుపతి జిల్లాలో ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థల ఏర్పాటు, వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులతో అంతర్జాతీయ స్థాయి జాతీయ రహదారుల యొక్క విస్తరణ, అభివృద్ధి, విమానాశ్రయం. కొత్త రైల్వేలైన్లు, రైల్వేస్టేషన్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిలు వంటి అభివృద్ధి పనుల వారసులుగా బిజెపి కార్యకర్త యొక్క సారథ్యం అన్నారు. ప్రతీ కార్యకర్త మంగళవారం ఉదయం 9 గంటలకు లీలామహల్ సర్కిల్ వద్ద శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం నుండి ప్రారంభమయ్యే ర్యాలీలో పాల్గొని అనంతరం తుడ కార్యాలయం వెనుక గల కచ్చపి ఆడిటోరియంలో జరిగే సభలో పాల్గొనాలన్నారు.



## మంత్రి నాదెండ్లకు ఘనస్వాగతం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కోడూరు పర్యటనకు రేణిగుంట విమానాశ్రయంకు సోమవారం ఉదయం చేరుకున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు జనసేన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా, అన్నమయ్య జిల్లా జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ కోడూరులో మార్కెట్ ఛైర్పర్సన్ ప్రమాణస్వీకారంలో పాల్గొనేందుకు వెళ్ళారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, రాష్ట్ర హస్తకళల అభివృధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వెళ్ళారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు నరసింహాచ్చారి, నరేంద్ర, ఆదం సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు రాజా రెడ్డి, సుభాషిణి, బాబ్జీ, జానకి, సుధా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో కోటి రూపాయలతో అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్ ప్రారంభం

**ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని, చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకమైన అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.కోటి 4లక్షల 64 వేల నిధులతో మంజూరు చేసింది. ఈ కేంద్రాన్ని ముఖ్యఅతిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్‌కట్ చేసి లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని కి మండల స్థాయి అధికారులు, వ్యవసాయ సిబ్బం, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. కోడింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాయలసీమ జోన్ మొత్తానికి ఎరువు లు, పురుగు మందులు, విత్తనాలకు కోడింగ్ విధానాన్ని తొసారిగా చంద్రగిరి లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతుల పట్ల ఉన్న దూరదృష్టి కారణంగానే రాయల





సీమ జోన్‌కు ఈ కేంద్రాన్ని చంద్రగిరిలో ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే నాని తెలిపారు. గత ఐదేళ్లలో రైతాంగాన్ని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్ (ఆర్ సి సి)అనే వ్యవసాయ రంగానికి సంబంధించిన సమాచారాన్ని, డేటాను సేకరించి, విశ్లేషించి, నిల్వ చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రాంతీయ కేంద్రం. ఈ కేంద్రం ద్వారా పంటల వివరాలు, దిగుబడి అంచనాలు, వాతావరణ సమాచారం, నేల ఆరోగ్య స్థితి వంటి కీలకమైన డేటాను సేకరిస్తారన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుతో చంద్రగిరి నియోజకవర్గం వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా మారనుం. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 1500 అర్జీలు



(మొదటిపేజీ తరువాయి)

శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ సంయుక్తంగా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ అతిథి భవనంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యలు పరిష్కార వేదిక పీజీఆర్ఎస్)లో పాల్గొని శ్రీకాళహస్తి డివిజన్‌లో మారుమూల ప్రాంతాలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి వచ్చిన అర్జీదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా షామియానా ఏర్పాటు చేసి కుర్చీలు వేసి త్రాగు నీటి సౌకర్యం, భోజన ఏర్పాటు చేసి, వృద్ధులకు వికలాంగులకు వీల్ చైర్లను కూడా ఏర్పాటు చేసి అర్జీదారులు నుండి అర్జీలను స్వీకరించారు వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. శ్రీకాళహస్తి డివిజన్‌లోని తహసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారులు ప్రజాసమస్యలు పరిస్కార వేదికలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల పరుస్తున్న ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక శ్రీకాళహస్తి పట్టణంలో స్థానిక శాసన సభ్యులు కోరిన మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు వద్ద కె జిల్లా, డివిజన్, మండల స్థాయి ప్రభుత్వ యంత్రాంగం రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవలసిందిగా తెలిపారు. దీని వల్ల మీరు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేదన్నారు. మీరు పిజిఆర్ఎస్ నందు ఇచ్చిన ప్రతి అర్జీకి తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మరొకసారి సెప్టెంబర్ మాసంలో ప్రజా సమస్యలు పరిష్కారం వేదికను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ప్రజలు దగ్గర నుండి అర్జీలను స్వీకరించి అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కారం చూపారు. పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజాసమస్యల పరిష్కారం వేదికను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరుని కోరగా వారు తక్షణమే స్పందిస్తూ ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజా సమస్యలు పరిష్కారం వేదికను ఏర్పాటు చేసి అర్జీలను స్వీకరిస్తూ ప్రజలుసమస్యలను వింటూ అప్పటికప్పుడే పరిష్కారం చూపుతూ, పరిష్కారం కానీ వాటిని నిర్దేశించిన గడువు లోపల పరిష్కారం చూపేలా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు వద్దనుండి స్వీకరించిన ప్రతి అర్జీ ని ఆన్లైన్లో నమో చేసిన వాటిపై తానే ప్రత్యేకంగా పరిశీలించి ప్రతి నెల ప్రజా సమస్యలు పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తామన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక నందు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి వినతులను స్వీకరించి, వాటిని ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు. సంబంధిత అధికారులు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖలు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రతి సోమవారం కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం జరిగిన ప్రజా సమస్యలు పరిష్కారం వేదికలో సుమారుగా 1500 అర్జీలు వచ్చాయని అందులో అత్యధికంగా 80 శాతం వరకు భూసమస్యలు, రెవెన్యూ సమస్యలకు సంబంధించినవన్నారు. ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో వచ్చిన అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. స్పెషల్ డ్రైవ్ పీజీఆర్ఎస్‌లు నిర్వహించడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తద్వారా సమస్యలను పరిష్కరిం చేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక శ్రీకాళహస్తి డిఎస్‌పి, కె.ఎస్. మూర్తి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ భరత్ రెడ్డి, శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ పి.భవాని ప్రసాద్, రేణిగుంట, శ్రీకాళహస్తి, ఏర్పేడు, తోట్టంబేడు తహసీల్దార్లు, ఏంపిడిఓలు, శ్రీకాళహస్తి డిఎల్‌డిఓ, శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూ అధికారులు, ఏపిఎస్‌పిడిసిఎల్ అధికారులు, ఇరిగేషన్, హౌసింగ్, పశు సంవర్ధక శాఖ, కార్మిక శాఖఐ సిడిఎస్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దుదాం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు డిఈఓ, జడ్పీ సీఈఓ, పిడి డిఆర్ డిఏ, పిడి డ్వామా, ఐసిడిఎస్ పిడి, ఎపిసి ఎస్ఎస్ఎ, సంబంధిత అధికారులతో దూర విద్యా విధానంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా ఎస్ఎస్‌సిలో ఉత్తీర్ణులైన వారితో పాటు పాఠశాలల్లో ఎస్ఎస్‌సి పూర్తి చేసి వివిధ కారణాల వలన ఇంటర్మీడియట్ చదవలేక పోయిన వారికి, కళాశాల చదువు మానివేసిన వారికి ఇంటర్ ఫెయిల్ అయిన వారికొరకు సార్వత్రిక విద్యావిధానంలో ఇంటర్మీడియట్ కోర్సు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కోర్సును 2010-11లో ప్రారంభించడం జరిగిందన్నారు. 10వ తరగతి పూర్తి చేసి, ఆగష్టు 31, 2025 నాటికి 15 సంవత్సరములు నిండిన వారందరికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం. ఇంటర్మీడియట్ కోర్సుకు గుర్తింపు పొందిన ఏదైనా బోర్డు నుండి లేదా ఏపీఓఎస్ఎస్ ద్వారా పదవతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి లేదని తెలిపారు. ప్రవేశ చెల్లుబాటు కాల వ్యవధి ఐదు సంవత్సరములు అని, ప్రవేశం పొందిన తరువాత 5 సంవత్సరాలలో 9 పర్యాయాలు పరీక్ష వ్రాసే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రెడిట్ అక్యుములేషన్ పరీక్షా విధానం అభ్యాసకులు ఒకేసారి అన్ని సబ్జెక్టులలో పరీక్షకు హాజరు కావాలనే నియమం లేదు. ఒకటి కాని అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులలో కాని వారి సౌలభ్యాన్ని బట్టి హాజరు కావచ్చునని, నిర్ణీత 5 సంవత్సరాలలో ఎప్పుడు వారు కోర్సులో ఎంపిక చేసుకొన్న అన్ని సబ్జెక్టులు పాస్ అవుతారో అప్పుడు పాస్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయని తెలిపారు. సంవత్సరంలో రెండు పర్యాయములు అనగా మార్చి, ఏప్రియల్, మే, జూలైలలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. దేశంలోని గుర్తింప బడిన బోర్డులలో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయినప్పటికీ, అట్టి వారు పాసైన రెండు సబ్జెక్టుల వరకు మార్కులు బదలాయించుకునే అవకాశం ఉంటుందని, అట్టి సబ్జెక్టులు అడ్మిషన్ పొందిన గత 5 సంవత్సరాలలోపు పాసై ఉండాలన్నారు. పరీక్షకు హాజరు కావాలనే నియమం లేదని తెలిపారు. ఎస్ఎస్‌సికి రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 అందరికీ అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి పురుషులకు రూ.1300, ఇతరులకు అనగా మహిళలు ఎస్సీ ఎస్టీ,బీసీ మైనారిటీలు, దివ్యాంగులు ట్రాన్స్ జెండర్లు ఎక్స్ సర్వీస్ మెన్లకు రూ.900లని,పాఠ్యపుస్తకాలు, సర్టిఫికెట్లు ఇంటి చిరునామాకు పంపుటకు పోస్టల్ చార్జీలు రూ.200లని, అడ్మిషన్ ఫీజు రాయితీ పొందేవారు సంబంధిత ధృవీకరణ పత్రములు ఆన్లైన్ అప్లికేషన్లో అప్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రవేశ రుసుము, రిజిస్ట్రేషన్‌ఫీజు రూ.200 అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి పురుషులకు రూ.1400,ఇతరులు అనగా మహిళలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు, దివ్యాంగులు ట్రాన్స్ జెండర్లు ఎక్స్ సర్వీస్ మెన్లకు రూ.1100 పాఠ్య పుస్తకాలు, సర్టిఫికెట్లు ఇంటి చిరునామాకు పంపుటకు పోస్టల్ చార్జీలు రూ.200 అడ్మిషన్‌ఫీజు రాయితీ పొందేవారు సంబంధిత ధృవీకరణ పత్రములు ఆన్లైన్ అప్లికేషన్లో అప్లోడ్ చేయవలెనని,పరీక్షా రుసుము ప్రతి సబ్జెక్టుకు రూ.150 ప్రాక్టికల్స్ కలిగిన ప్రతి సబ్జెక్టుకు అదనంగా రూ.100, దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష ఫీజులో రాయితీ కలదని కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం లేదా కార్యక్రమంలో సమాజంలోని వివిధ వృత్తిలో ఉన్న 15 సంవత్సరాలు పైబడిన వయోజనులను దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన కార్యక్రమమన్నారు. వివిధ రకాల సహాయకులు వివిధ కార్యాలయాల వారికి చదువుకునే సువర్ణ అవకాశమన్నారు. నిరక్షరాస్యులను అక్షరాసులుగా తీర్చిదిద్దడంపై పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత పై నిరంతర విద్యను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. సెలవు దినంలలో పాఠశాలను నడపడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దూర విద్యా విధానంపై పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ వరలక్ష్మి, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, పిడి డిఆర్డిఏ శ్రీదేవి, పిడి ఐసిడిఎస్ వెంకటేశ్వరి, పిడి డ్వామా రవికుమార్, ఏపిసి ఎస్ఎస్ఏ వెంకటరమణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 వినతులు:కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 13 మంది తమ సమస్యలు తెలుపగా, 25 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా డిప్యూటీ మేయర్లు నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, శైలజలు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపిలు, శానిటరీ సూపర్‌వైజర్లు, తదితరులు ఉన్నారు.

## ముగిసిన కేంద్ర బృందం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

పర్యటన ఉద్దేశాన్ని వివరించి ఒక్కొక్క పథకానికి సంబంధించి రైతులు, లబ్దిదారులతో చర్చించి వారి అభిప్రాయాలను సూచనలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. గత మూడు సంవత్స రాలలో జరిగిన పనులను కేంద్ర బృందం పరిశీలించారు. కేంద్ర బృంద అధికారులు మాట్లాడుతూ పథకాల అమలు సంతృప్తికరంగా ఉన్నాయని, ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న గోకులం షెడ్లు,మొక్కల పెంపకము రైతులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లైజినింగ్ అధికారి సునీల్ కుమార్, ఉపాధి ఏపీవో మురుగేషన్, ఏపిఎం నీరజ, సర్పంచ్ పార్వతమ్మ ,వీరప్పల్లి ఎంపిటిసి సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు ఆంజప్ప, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది, నాయకులు ఆదినారాయణ, మనోహర్, హరినాథ్, వెంకటప్ప, రాజాబాబు, వేణు కుమార్, గంగిరెడ్డి, మల్లి, ఆనంద, జయరాం రాజు, హరి, గామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## పనపాకం పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**చంద్రగిరి మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే**

**పనపాకం పంచాయతీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రజలకు ఎమ్మెల్యే హామీ**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పనపాకం పంచాయతీలో, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, ఎన్.టీ.ఆర్ భరోసా పింఛను, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటుగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నరని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థరాజకీయాల కోసం చంద్రగిరి మండలం అభివృద్ధి నోచుకోలేదు. మండలంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో సుమారు 600కుట్టు మిషన్లను అందజేయడం, మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. చంద్రగిరి మండలం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకంలో 4504 రైతులకు సుమారు 2కోట్ల 94 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. పనపాకం పంచాయతీలో సుమారు 90% ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసామన్నారు . కొన్ని అనివార్య కారణాలవలన కొంతమందికి పథకాలు అందలేదు. అందని వారి యొక్క సమస్యను అధికారుల వద్దుకు తీసుకువెళ్లితే సమస్య పరిష్కారం చూపుతారని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. అనంతరం పనపాకం పంచాయతీలోని సమస్యలను అర్జిల రూపంలో తీసుకొని మరికొన్ని సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు రేషన్, ఫించను, ఇంటి పట్టాలు, భూసమస్యలను, పోలీస్ ఔట్ పోస్ట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పనపాకం నుండి అనుపల్లి రోడ్డు, ఆవుల ఆసుపత్రి ప్రధాన సమస్యలుగా గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగాపై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, రమేష్ రెడ్డి, గౌస్ బాషా, ఎజీ పల్లి బాల, ప్రవీణ్ రాయల్, సక్కురి ధనంజయ రెడ్డి, తహసీల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు, శేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ వినుతులను సత్వరమే పరిష్కరించాలి

**– నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడి కక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీ ఆర్ఎస్‌లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా పి.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన తహసిల్దారు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు బాబు సోమవారం ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తహసిల్దారు బాబు చెప్పారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయనున్నట్లుతెలిపారు. కార్యక్రమంలో ఉప తహసిల్దారు ఈశ్వర్ రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి క్షీరాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీశ్వరస్వామికి క్షీరాభిషేకం చేసిఅభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంక రించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తు లు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## ఐటీఐలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతిపురంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ గణేష్ తెలిపారు. పదవతరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 25వ తేదీలోపు ఒరిజినల్ ధృవపత్రాలతో కళాశాలలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8500021856, 8297006849, 9441647174 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## స్కూల్ గేమ్స్ సెక్రటరీ పోస్టుకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రెండు ఏళ్ల కాలవ్యవధితో స్కూల్ గేమ్స్ సెక్రటరీ పోస్టు నియామకానికి అర్హులైన స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్), పీఈటీల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేబీఎన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కనీసం 10ఏళ్ల సర్వీసు కలిగి అర్హులైన ఉపాధ్యాయులు ఈనెల 20వ తేదీలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

## డీ పార్మసీ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను డీ ఫార్మసీ రెండేళ్ల కాలవ్యవధిగల కోర్సులో ప్రవేశాలకు దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ద్వారకనాథ రెడ్డి తెలిపారు. ఇంటర్ బైపీసీ, ఎంపీసీ రెగ్యులర్ లేదా ఓపెన్లో ఉత్తీర్ణులై విద్యార్థులు ఈ కోర్సుకు అర్హులని తెలియ జేశారు. విద్యార్థులు వెబ్ సైట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఫార్మసీ విభాగం నందు ఈనెల 19వ తేదీ లోపు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు 9908857585, 9966761446, 9963541557, 9550690007, 9059698747 నంబర్లుకు వాట్సప్ ద్వారా పంపవచ్చని తెలియజేశారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలనపై గోడ పత్రిక ఆవిష్కరణ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో జాతీయ నులి పురుగుల నిర్మూలన పై గోడపత్రికను ఇన్చార్జి ఎంపిడిఓ మధుసూదన్, వైద్యాధికారి భువనేశ్వరి ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ ఆరోగ్య పర్యవేక్షకులు , ఆల్ హెల్త్ అసిస్టెంట్ మేల్ అండ్ ఫిమేల్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లోని సమస్యలు వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పులిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ఎస్)కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్జీదారుల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అర్జీదారుల సమస్యలను వింటూ సంబంధిత జిల్లా అధికారులకు అర్జీల పరిష్కారం






నిమిత్తం తగు సూచనలు జారీ చేస్తూ.. రెవిన్యూ సమస్యలపై సంబం ధిత తహసిల్దార్‌తో ఫోన్ ద్వారా మాట్లాడారు. అర్జీదారుల సమస్య లపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్, తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుని కలిసిన మండల నాయకులు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, చిత్తూరు పర్యటనలో భాగంగా సోమవారం చిత్తూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా చౌడేపల్లి మండలం బిజెపి అధ్యక్షుడు మనోహర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు చిత్తూరుకు వెళ్లి మాధ వులు కలిశారు. ఆయనను కలిసి మండల సమస్యలు వివరించినట్లు వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సానుకూలంగా స్పందించారని మనోహర్ తెలిపారు జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు లోకేష్, రాష్ట్ర నాయకుడు గద్దోడి ప్రవీణ్, శేఖర్ రెడ్డి పలు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవను కలిసిన వారిలో ఉన్నారు.



## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు



చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని కాటిపేరి గ్రామానికి చెందిన కుమార్ రెడ్డి పి జి ఆర్ ఎస్ ద్వారా మాదిగ కుంట చెరువు ఆక్రమణకు గురైనదని ఫిర్యాదు చేయగా సదరు అర్జీ పై కాటిపేరి గ్రామ విఆర్ఓ రెడ్డప్ప మరియు సర్వేయర్ శారద సర్వే చేయగా అందులో 196 సర్వేనెంబర్ మాదిగ కుంట 20 సెంట్లు ఆక్రమణకు గురైనదని 195 వంక పరంబోకు 56 సెంట్లు ఆక్రమణ జరిగినట్లు నిర్ధారించినారు. ఆక్రమణదారులైన చంద్రారెడ్డి, రాజారెడ్డి లకు ప్రభుత్వ స్థలమును ఆక్రమించడం నేరమని ఇకమీదట దీన్ని సాగు చేస్తే చట్టరీత్య చర్య తీసుకుంటామని అందులో ప్రభుత్వ భూమి అని ఎవరైనా ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆక్రమణదారులకు తెలియ పరుస్తూ ఒక శిలాఫలకము ఏర్పాటు చేస్తామని వివరించారు.

## యువకుడు దారుణ హత్య



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలం లో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. డీఎస్పీ సాయినాథ్ కథనం మేరకు బోడ గుట్టపల్లి పంచా యతీ తొట్టిగాని ఇండ్లుకు చెందిన సదాశివం కుమారుడు విజయ్ కుమార్(24) తమిళనాడు రాష్ట్రం పరదరామిలో ఆవుల వ్యాపారం చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే ఆదివారం వారాంతం కావడంతో స్వగ్రామానికి విచ్చేశారు. స్నేహితులతో కాసేపు మాట్లాడి వస్తానని చెప్పి వెళ్లిన అతను ఎంతకూ ఇంటికీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అతనికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో అతని స్నేహితులను విచారించగా తెలియదని సమాధానం చెప్పడంతో వారు ఇంటికి వచ్చేసారు. అయితే సోమవారం ఉదయం తాము సాగు చేస్తున్న పంట పొలం వద్ద విజయ్ కుమార్ చెట్టుకు ఉరి వేసుకుని కనపడటంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే డీఎస్పీ సాయినాథ్, తవనంపల్లి ఎస్ఐ చిరంజీవి సిబ్బందితో కలిసి ఘటనా స్థలికి చేరుకున్నారు. వారు మృతదేహాన్ని పరిశీలించగా రక్తపు మడుగులో చెట్టుకు ఉరి వేయడంతో హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు

**– టిడిపి సీనియర్ నాయకుడు రామానుజం చలపతి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపడితే నగిరిలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని నిర్మిస్తామని మొక్కు కున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు జన్మభూమి లోగో సృష్టికర్త రామానుజం చలపతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్ర బాబు నాయుడు 2024 సార్వత్రిక ఎన్నికలలో గెలిచి రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపడితే నగిరి నియోజకవర్గం పరిధిలో వినా యకస్వామి ఆలయాన్ని నిర్మిస్తానని వినాయక స్వామిని మొక్కుకున్నా మని, అందులో భాగంగానే వినాయక స్వామి ఆలయాన్ని నిర్మించడం చేపట్టడంతో కొంతమంది సొంత పార్టీ నేతలు ఆలయ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని రామానుజ చలపతి అన్నారు. సంకల్పం గట్టిగా ఉండటంతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఆ మేరకు ఆలయం నిర్మిస్తుండగా స్థానిక తాసిల్దార్ ఆలయం నిర్మిం చేందుకు అనుమతులు లేవని చెప్పడం బాధాకరమన్నారు. దీనిపై విచారణ చేయగా నగిరిలోని సొంత పార్టీ నేతలే గుడి నిర్మాణానికి అడ్డు తగులుతున్నారని తెలిసిందని దీనిపై జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ ప్రత్యేక దృష్టి సారించి గుడి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## భూరేసర్వే త్వరితగతిన పూర్తి చేయండి

**యాదమరి మేజర్‌న్యూస్:** మండలంలో మూడవ దశ భూముల రెస ర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని తహశీల్దార్ పార్థసారథి అధికా రులను ఆదేశించారు .సోమవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యా లయంలో సర్వేయర్లు, వీఆర్వోలతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రిసర్వే లో భాగంగా మూడవదశలో మండలంలోని యాడమరి, మాదిరెడ్డిపల్లి, కుక్కలపల్లి, దాసరాపల్లి గ్రామాల్లో ఈ నెల 20లోపల పూర్తి చేయాలన్నారు. ఏటువంటి వివా దాలకు చోటు లేకుండా ఇరుపక్షాల భూ యజమానులు సమక్షంలో సర్వే చేయాలన్నారు.సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 15 ఫిర్యాదులు వచ్చాయని ఎక్కువగా భూ సమస్యలు, రీసుర్వే లపై అందాయని ఈ సందర్భంగా తహశీల్దార్ చెప్పారు.

## టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా గుణశేఖర్



**నగరి, మేజర్ న్యూస్:** టీడీపీ పట్టణ అధ్యక్షుడిగా గుణశేఖర్ పపట్టణ ప్రధాన కార్యదర్శిగా విఎన్ శ్రీనివా సులును ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ ఆఫీసులో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. నిన్నటి వరకు పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన రమేష్‌బాబు సోమవారం పార్టీ కార్యాల యంలో జరిగిన సమన్వయ సమావేశంలో పట్టణ నాయకులు సమ క్షంలో పార్టీ అధ్యక్షుడిగా గుణశేఖర్‌ను పట్టణ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్ష పదవి చేపట్టబోతున్న గుణశేఖర్ ఎమ్మెల్యే నా మీద నమ్మకంతో అధ్యక్ష పదవి ఇవ్వడాన్ని గొప్ప విషయంగా ఆయన పరిగణించారు. ఇచ్చిన పదవికి అన్ని విధాల అన్ని వర్గాల నుంచి న్యాయం జరిగే విధంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపి పార్టీని మరింత మంచి స్థాయికి చేరేంతవరకు నిద్రపోనని ప్రతిజ్ఞ చేశారు. ఈ పదవి నాకిచ్చినందుకు ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపున్నారు. తరువాత పార్టీ ఆఫీసులో పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి విఎన్ శ్రీనివాసులు గాలి భాను ప్రకాష్‌ను సన్మానించారు తదుపరి పట్టణ పార్టీ సభ్యులు గుణశేఖర్, శ్రీనివాసులను శాలువతో కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం పలికిన ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ పిఏసి చైర్మన్,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సోమవారం రేణిగుంట ఎయిర్ పోర్ట్ వద్ద సూళ్లూరుపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఘన స్వాగతం పలికారు. రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌ను రేణిగుంట ఎయిర్ పోర్ట్ వద్ద ఉయ్యాల ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఉయ్యాల ప్రవీణ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



## ఆటో ను ఢీ కొన్న లారీ - ఒకరికి తీవ్రగాయాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పండ్లూరు జాతీయ రహదారిపై ఆటోను వెనుక నుంచి లారీ ఢీకొన్న ప్రమాదంలో కొత్తూరు ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ సుధాకర్‌కు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. నాగలాపురం నుంచి గూడూరుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యమైన పండ్లూరు జాతీయ రహదారి వద్దకు వచ్చే సరికి వెనుకనే వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సుధాకర్‌కు తీవ్రగాయాలు కావడంతో హైవే అంబులెన్స్‌లో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఆటోమొబైల్స్ యజమాని మెకానిక్‌పై దాడి.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో బైక్ మెకానిక్స్ యూనియన్ సభ్యులు సిఐ నరసింహారాజుకి మెకానిక్‌పై ఆటోమొబైల్స్ యజమాని దాడి చేశారని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బైక్ మెకానిక్ యూనియన్ నాయకులు, ఆటోమొబైల్స్ యజమాని దాడిలో గాయపడిన బాధితులు మీడియాతోమాట్లాడారు.....ఆటోమొబైల్స్ వద్ద బైక్ మెకానిక్స్‌ని పెట్టుకుని వినియోగదారులను అక్కడే నామమాత్రపు చార్జీలతో రిపేర్లు చేయిస్తున్నందుకు యూనియన్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ బైక్ మెకానిక్స్ వద్దే వినియోగదారులు రిపేర్లు చేసుకోవాలి, ఆటోమొబైల్స్ లో స్పేర్ పార్ట్స్ మాత్రమే అమ్మాలని తీర్మానం చేసుకొని ఉన్నాము. కాగా దీనిని ఉల్లంఘిస్తూ ఆటోమొబైల్ యజమాని ఎప్పటికప్పుడు వినియోగదారులను మభ్యపెట్టి వేరే చోటికి తరలించి రిపేర్లు చేస్తున్నారు. దీనిని ప్రశ్నించినందుకు మెకానిక్స్ పై దాడి చేశారని తెలిపారు. ఈ విషయంపై సీఐ నరసింహారాజును వివరణ కోరగా ఆటో మొబైల్ షాపు యజమానిపై కూడా దాడి చేశారని వారు సీసీటీవీ పుటేజులు చూపించడం జరిగిందన్నారు. ఇరువురిని పిలిపించి విచారించి న్యాయం చేస్తానని మెకానికల్ వారికి తెలిపారు. అనంతరం మెకానికల్ వారు సిఐ నరసింహారాజుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## కురుగొండసొసైటీ అధ్యక్షులు డా.దారఅంకయ్యకు సన్మానం

**ఓజిలి మేజర్‌న్యూస్:** మండలంలోని కురుగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య కురుగొండ సొసైటీ అధ్యక్షు లుగా నియమితులైన సందర్భంగా ఆయనను సోమవారం నాయుడుపేట పట్టణంలో ఆయన నివాసంలో పలువురు తెదేపా నేతలు మర్యాదపూర్వం కలిసి శాలువాలతో ఘనం సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అట్రాసిటీ విజిలెన్స్ నెంబర్ ఉచ్చూరు వెంకటయ్య , ఓజిలి మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను బాబు, పాలేలి అంకయ్య, తిరునామల్లి ముత్యాల బాబు, కల్లూరి సిద్ధార్థ, పసల సురేష్, సాధారి ఈశ్వరయ్య, పాలూరు సతీష్, నగరం లోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## పెనుమూరు నూతన ఎస్సైకి జాప్ సభ్యులు సత్కారం



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** పెనుమూరు మండలం పోలీస్ స్టేషన్‌లో ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సైని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) జిల్లా నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాప్ జిల్లా అధ్యక్షుడు జాన్ బాబు, ఉపాధ్యక్షులు జ్ఞానప్రకాశ్, ఈసీ సభ్యులు లోకేష్ కరుణకుమార్ తదితరులు ఎస్సైని శాలువాతో సత్కరించారు. జాప్ నాయకులు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సై బాధ్యతలు మరింత కీలకమని తెలిపారు. పెనుమూరు ప్రాంత ప్రజల సమస్యలను శీఘ్రంగా పరిష్కరించి, చట్టసువ్యవస్థను కాపాడేలా కృషి చేస్తారని నూతన ఎస్సైపై నమ్మకం వ్యక్తం చేశారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ స్టేషన్‌ను నడపడం, ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం సృష్టించడం, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించడం తన లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారమే శాంతి భద్రతల సాధనకు బలమని, అందరూ చట్టపరమైన మార్గాల్లో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

# మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

### - తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పుత్తూరు టౌన్ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ రైటర్‌గా విధులు నిర్వహిస్తు యాక్సిడెంట్ అయి మరణించిన వై.అయ్యప్ప పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు జిల్లా ఎస్పీ స్వయంగా కానిస్టేబుల్ స్వగ్రామైన కార్వేటినగరం అంతిక్రియలకు హాజరై గౌరవ వందనం చేసినారు. అలాగే మరణించిన కానిస్టేబుల్ వై. అయ్యప్ప గార్డె ఆఫ్ హానర్ కూడా ఇవ్వడం జరిగింది. పోలీస్ శాఖ తరఫున చనిపోయిన అయ్యప్ప కుటుంబానికి లక్ష రూపాయలు ఫండ్ అందజేశారు. అందులో భాగంగా దహన సంస్కరణలకు ఖర్చులకు 25000, రూపాయలు.ఫ్లాగ్ ఫండ్ 25000, విడో ఫండ్ 50,000 కింద కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. రాత్రి 9:30 గంటల ప్రాంతంలో కార్వేటినగరం మండలం సురేంద్రనగరం సమీపంలో పుత్తూరు కార్వేటినగరం రోడ్డు లోని పెద్ద కనుమ వద్ద రోడ్డు ప్రమాదం జరిగి మరణించారు. అంతకు ముందు కేసు పని నిమిత్తం పల్లెపట్టుకు వెళ్ళుతున్నట్లు భార్య కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి బయలుదేరి వెళ్ళినాడు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డిఎస్పి రవికుమార్ చిత్తూరు డిఎస్పి పుత్తూరు ఎస్ఎస్ఓ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది హాజరైనారు.









## నగరంలో హర్ ఘర్ తిరంగా హర్ ఘర్ స్వచ్ఛతా ర్యాలీ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నగరపాలక పరిధిలోని ప్రధాన కూడళ్లలో హర్ ఘర్ తిరంగా హర్ ఘర్ స్వచ్ఛతా ర్యాలీలు నిర్వహించారు. నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మార్గనిర్దేశంలో ఎంహెచ్వో డా.పి.లోకేష్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య విభాగం పారిశుద్ధ్య కార్మికులు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంహెచ్వో మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని.. స్వచ్ఛతా కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలన్నారు. రోడ్లపై చెత్త పడేయరాదని, గృహాల్లో వ్యర్థాలను తడి,పొడిగా వేరుచేసి అందివాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురి అరెస్టు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** సోమవారం మండల పోలీస్ సిబ్బంది బండపల్లి బస్‌స్టాప్ వద్ద గంజాయి అక్రమంగా తరలిస్తుం డగా ముగ్గురిని అరెస్ట్ చేసారు .గెవెనమ్మ, పూతలపట్టు మండలం బండపల్లి గ్రామానికి చెందినది మిగతా ఇద్దరు విగ్నేష్,మనోహర్ తమిళనాడు వేలూరు కి చెందినవారని సి ఐ కృష్ణమోహన్ చెప్పారు. స్మగ్లర్స్ వద్ద నుండి 1.1 కిలోల గంజాయి, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి మొత్తం విలువ సుమారు రూ.2,15,000 ఉంటుందని పోలీస్ సిబ్బంది తెలిపారు. అరెస్టయినవారిని రిమాండ్‌కు పంపించగా, కేసు దర్యాప్తు కొనసాగుతోందని సి ఐ కృష్ణమోహన్ చెప్పారు.

## నూతన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కున తం పంచాయతీలో సోమవారం నూతన అంగనవాడి భవనాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. మండల పరిధిలో చెక్కునత్తం పంచాయితీలో ఎమ్మెల్సీ విస్తృత పర్యటన చేశారు.చెక్కునత్తం గ్రామంలో సిసి రోడ్డుకు పూజలు చేసి ప్రారంభం చేశారు.అనంతరం చెక్కునత్తం గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు.చెక్కునత్తం పంచాయితీ సచివాలయంను సందర్శించి సిబ్బందితో స్థానిక సమస్యల పై చర్చించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యం వాహన కార్యదర్శి చెక్కు నత్తం మణి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## టీడీపీ నేతల పచ్చరొట్టు విత్తనాలు పంపిణీ



**కోట, మేజర్‌న్యూస్:** కోట రైతు సేవా కేంద్రం వద్ద టీడీపీ నాయకులు చేతు లు మీదుగా పచ్చరొట్టు విత్తనాలు పంపిణి చేశారు. జీలుగలు 50% రాయితీపై బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులకు పంపిణీ చేస్తారని వ్యవసాయ శాఖ అధికారి సుచేంద్రప్రసాద్ తెలిపారు. రైతులు రాయితీపై పచ్చ రొట్ట విత్తనాలు పొందడానికి తమ రెవెన్యూ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో పొలం పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకుని వచ్చి బయోమెట్రిక్ విధానం ద్వారా విత్తనాలను పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్ ,కోట ఎంపీటీసీ షేక్. శంషుద్దీన్ , సురేష్, వెంకన్నపాలెం సర్పంచ్ కె.మధు యాదవ్ సీనియర్ టిడిపి నాయకులు ఎం శ్రీధర్ రెడ్డి , టిడిపి నాయకులు నాయబ్ రసూల్ , మండల వ్యవసాయ అధికారి ఎం. సుచేంద్ర ప్రసాద్ , వ్యవసాయ విస్తరణ అధికారి డి .సాయి కుమార్ ,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం. వినయ్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## భారీవర్షంతో 270 ఎకరాల్లో నేలవాలిన పంటలు 148 మంది రైతన్నలకు రూ.3.5 కోట్లు నష్టం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మరో నాలుగు రోజుల్లో కోత కోయాల్సిన వరి పంట,నాలుగు రోజుల్లో పంట చేతికొస్తుందని సంబరపడిన 148 మంది రైతన్నలకు ఆదివారం రాత్రి ఓ గంటపాటు కురిసిన వర్షం కేవలం కంటతడినే మిగిల్చింది. దీంతో 270 ఎకరాల్లో పంట నేలవాలి మొలకెత్తి, పాచిపోతుంది. అతి వృష్టి.. అనావృష్టి అన్న చందంగా అదునుకు కురవాల్సిన వర్షం అదునుదాటి కురవడంతో రైతులకు తీరని నష్టాన్ని తెచ్చిపెట్టింది. వాకాడు మండలంలో ఈ ఖరీఫ్లో 1.5 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేపట్టారు. అందులో తొలిదశ వరికోత ఈ ఆగస్టు ప్రారంభం నుంచి ఇప్పటికీ 209 ఎకరాల్లో పంట కోతలు పూర్తి చేయడం జరిగింది. ఈ నెల 15 నుంచి ప్రారంభం కాన్నున రెండో దశ పంట మొత్తం 270 ఎకరాల్లో నేలవాలి పనికిరాకుండా పోయిందీ. నేల వాలిన పంటలతో మండలంలో దాదాపు 3.5 కోట్లు నష్టం వాటిల్లినట్లు రైతులు అంటున్నారు.సకాలంలో కురవాల్సిన వర్షాలు కురవకపోవడంతో మండలంలో మరో వెయ్యి ఎకరాల్లో పొట్ట, వెన్ను దశలో పైర్లు ఉన్నాయి. పండించిన పంట చేతికందే సమయంలో ఒక్క సారిగా గాలి వాన భీభత్సరి చేయడంతో పంట నేలవాలి పనికిరాకుండా పోయి రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చింది. ఈ సారి రైతులు అప్పులు చేసి, మరి పంటలు సాగు చేశారు. చివరకు కన్నీరే మిగిలిందని రైతులు వాపోతున్నారు. గతేడాది కనీసం పెట్టిన పెట్టుబడులు చేతికందక అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలకు ఈ వర్షం మరింత అప్పుల్లోకి నెట్టింది. ఈ వర్షం కొందరికి ఊరట కల్గించినప్పటికీ ఎక్కువగా శాతం మంది రైతులకు భారీ నష్టం వాటిల్లింది.





# గుడిపల్లి అరుణమ్మకు పలువురు నివాళులు

**భాను ప్రకాష్ రెడ్డిని పరామర్శించి ఓదార్చిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** టిటిడి పాలకమండలి సభ్యులు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భాను ప్రకాష్ రెడ్డి తల్లి గుడిపల్లి అరుణమ్మ మృతి చెందిన నేపథ్యంలో పలువురు ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు, ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అరుణమ్మ ఆదివారం ఓ ఆసుపత్రిలో మృతి చెందారు. దీంతో ఆమె పార్తివదేహాన్ని సోమవారం దర్శనార్థం వారి నివాసంలో ఉంచారు. ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి వేరువేరుగా అరుణమ్మ మృతి దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మాతృ వియోగం పొందిన భాను ప్రకాష్ రెడ్డిని ఓదార్చి తమ సానుభూతిని ప్రకటించారు. అలాగే డిప్యూటీ మేయర్లు ఆర్చి మునికృష్ణ, ముద్ర నారాయణ, పులిగోరు మురళి కృష్ణారెడ్డి, టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, గుండాల గోపీనాథ్ రెడ్డి, సుధ గౌడ్, మధు, మధుశేఖర్, గణపతినాయుడు, సునీల్, శ్రీనివాసులు, ప్రభాకర్ నాయుడు, సుబ్బు యాదవ్, కిరణ్, శరత్ చౌదరి, సుధాకర్ రెడ్డి, రాజకీయ ప్రముఖులతో పాటు టిటిడి అధి కారులు, పలువురు కార్పొరేటర్లు, మల్లం రవిచంద్ర రెడ్డి, ద్వార కనాథ్ రెడ్డి, బిజెపి నాయకులు గుడిపల్లి అరుణమ్మ మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అరుణమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థించారు. అనంతరం సాయంత్రం 4గంటలకు గోవింద ధామంలో బంధు మిత్రులు, కుటుంబసభ్యుల సమక్షంలో అరుణమ్మ దహన క్రియలు నిర్వహించారు.





# ప్రధానిని కలిసిన ఏపీ కూటమి ఎంపీల బృందం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో సోమవారం ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ఎంపీల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. రాష్ట్రానికి అత్యధిక నిధులు కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేసింది. సహచర ఎంపీలతో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రధాని నరేంద్ర మోడీని ఘనంగా సత్కరించి, తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేశారు. ఆపరేషన్ సిందూర్ ఘన విజయంపై ప్రధాని మోడీకి అభినందనలు తెలియజేశారు. అలాగే భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలలో ఇనుమడింపజేస్తున్న నరేంద్ర మోడీ వెంటే తాము నడుస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దేశసేవకు అంకితమవుతామని నినదించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.



# ప్రతి కార్యకర్త నాయకుడుగా ఎదగాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రతి బిజెపి కార్యకర్త ప్రజా నాయకుడుగా ఎదగాలని అందుకు అనుగుణంగా కుని వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సమస్యలు పరిష్కారం చేసే విధంగా స్థానిక నాయకత్వం కృషి చేయాలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న భాగస్వామ్యం ఉన్న పార్టీగా ప్రజాసమస్యల



ప్రణాళిక లు రచించు కోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపు ఇచ్చారు. చిత్తూరు జిల్లాలో చేపట్టిన సారథ్యం యాత్ర లో బాగంగా బిజెపి కార్యకర్తలు సమావేశంలో బిజెపి శ్రేణులు కు శానిర్దేశం చేశారు. బిజెపి కార్యకర్తలుకు భయం జంకు అవసరం లేదు. ప్రజాక్షేత్రంలో బిజెపి బలపడాలని అందుకు అనుగుణంగా గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటీసీ, మున్సిపల్ కార్పోరేషన్, కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేసేందుకు సమాయత్తం కావాలని మాధవ్ కార్యకర్తలలో జోష్ నింపే విధంగా ప్రసంగం కొనసాగించారు. బిజెపి కార్యాలయాలు ప్రజలు సమస్యలు పరిష్కారం చేసే వేకలుగా మార్చాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమాలలో ప్రజల సమస్య పరిష్కరించడానికి మనవంతు కృషి చేయాలని మండల, గ్రామ స్థాయిలో సమస్యలు తెలుసు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానన్నారు. అధికారంలో ఉన్న భాగస్వామ్య పార్టీగా నామినేటెడ్ పోస్టులతో పాటు సాగునీటి సంఘాలలో ప్రాతినిధ్యం వచ్చిన విషయాన్ని మాధవ్ గుర్తు చేశారు. అంతక మునుపు కట్టమంచి రామ లింగారెడ్డిని స్మరించుకుంటూ ఆయన కృషిని వివరించారు. కట్ట మంచి రామ లింగారెడి ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఆనాడు అయన చేసిన సేవలు మరువలేనివని, చిత్తూరు జిల్లాలో పాడి పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తాయన్నారు. అదేవిధంగా మామిడిరైతులకు భరోసా ఇచ్చేందుకు పార్టీపరంగా కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు, ప్రధాన కార్యదర్శి అట్లూరు శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు, బీజేపీ చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షుడు షన్ముగం పాల్గొన్నారు.

# అయ్యా మా రొయ్య రైతుని ఆదుకోరయ్య : పార్లమెంటులో ఎంపి



**రొయ్య రైతులను ఆదుకోండి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో రొయ్య సాగు రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం లోక్‌సభలో పేర్కొన్నారు. రాష్ట్రం నుండి ఉత్పత్తి అయ్యే రొయ్యలలో సుమారు 70% వరకు యునైటెడ్ స్టేట్స్‌కు ఎగుమతి అవుతుండగా, ఒక్క తిరుపతి జిల్లాలో సుమారు 28 వేల ఎకరాలలో సాగు జరుగుతుండగా సంవత్సరానికి సుమారు 1.25 లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతోందని ఆయన వివరించారు. అయితే ఇటీవల అమెరికా ప్రభుత్వం ఫించిన 50% దిగుమతి సుంకం వల్ల ఎగుమతులు ఆగిపోవడంతో 48 గంటల లోపే ధర క్వింటాల్‌కు ?230 మేర క్షీణించిందని పేర్కొన్నారు. తద్వారా రైతులకు టన్నుకు రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు నష్టపోయినట్లు ఎంపి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. ఈ ధరల పతనం వలన రైతులు తాము పెట్టిన పెట్టుబడి ఖర్చులనే తిరిగి పొందలేక పోతున్నారని, బ్యాంకులే కాకుండా ప్రైవేట్ అప్పుల్లో చిక్కుకుని తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. దీనికి తోడు, ప్రభుత్వ శీతల గిడ్డంగులు లేకపోవడం వలన రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకునే సౌకర్యం లేక తక్షణమే అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. ప్రత్యామ్నాయ మార్కెట్లుగా చైనా, లోకల్ ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించినా, అవి రైతులకు తగిన మద్దతు ఇవ్వడంలో విఫలమయ్యాయని ఎంపీ పేర్కొన్నారు. ఈ సంక్షోభం కారణంగా వేలా రొయ్య సాగు రైతుల జీవనాధారం ప్రమాదంలో ఉందని ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శీతల గిడ్డంగుల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ అంతర్జాతీయ ఎగుమతి మార్కెట్లను పరిశీలించి రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.






## జిల్లాలో పార్టీ ఇంకా బలోపేతం చేయాలి

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ**

**నగరి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ చిత్తూరు జిల్లా పర్యటన లో విచ్చేసిన సందర్భంగా నగరి నియోజవర్గం నుంచి నగరి, పుత్తూరు మండలం , రాజుల కండ్రిక, అడవి కండ్రిక, పుత్తూరు రూరల్, బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎం. నిషిధ రాజు ఆధ్వర్యంలో మహిళా మోర్చా నాయకులతో చిత్తూరు జిల్లా వివేక్ నంద గ్రుహానికి రాష్ట్ర అధ్యక్షులు గజమాల వేసి మహిళా మోర్చా నాయకులతో, విద్యార్థులతో జాతీయ జెండా పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ బయల్దేరి సభకు చేరుకోవడం జరిగింది..మాధవ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అన్ని నియోజవర్గంలో మండలాలు నందు మండల కమిటీ బూత్ కమిటీ శక్తి కేంద్రం, వేసి నాయకులతో కార్యకర్తలతో బిజెపి చేసిన పథకాలు పీఎం విశ్వకర్మ, పీఎం ఆవాస్ యోజన, ఇంకా ఎన్నో పథకాలు ప్రజలకు వివరించాలి, చిత్తూరు జిల్లాలో పార్టీ ఇంకా బలోపేతం చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మాజీ కార్యదర్శి లక్ష్మీవర్మ ,పుత్తూరు మండలం ఉపాధ్యక్షులు మధు, పుత్తూరు మండలం మాజీ ప్రధాన కార్యదర్శిలు మునస్వామి, గణేష్, ఓబీసీ అధ్యక్షులు హరి, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన గోడ పత్రిక ఆవిష్కరణ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎల్ పురుషోత్తం మాట్లాడుతూ చిన్న పిల్లలు నులిపురుగుల నివారణ మాత్రలు వాడడం ద్వారా రక్తహీనత లాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని తెలియజేశారు. అంగన్వాడి పిల్లలకు, పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ చైతన్య, ఎంఈఓ దామోదరం, ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, సిహెచ్ఓ మధుసూదన్,, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షులుని కలిసిన పర్వేవరణ పరిరక్షణ స్వచ్ఛంద సేవ సమితి



**నగరి, మేజర్ న్యూస్:**నగిరి రంగు నీటి సమస్య గురించి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ని కలిసిన పర్వేవరణ పరిరక్షణ స్వచ్ఛంద సేవ సమితి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ నీ చిత్తూరులో పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛంద సేవ సమితి లీడర్లు రమేష్, జగన్నాథం, ఎస్. ఎస్. వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం, వీ.టి. భాస్కర్ బాబు మరియు వ్యవసాయలు కలిసి నగిరి రంగు నీటికి సమస్య గురించి మెమొరండంకి ఇవ్వడం జరిగింది.

## విద్యుత్ చార్జీలు పెంపు పట్ల నిరసన



కె వి బి పురం మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కేవీ బి పురం లో విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర రైతుల ఆధ్వర్యంలో జిల్లా సిపిఐ ఎం దాసరి జనార్ధన్ సిఐటియు నాగరాజు అధ్యక్షతన విద్యుత్ చార్జీలు పెంపుపై సోమవారం ఉదయం 11 సమయంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచమని రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చింది ప్రతి విద్యుత్ మీటర్కు స్మార్ట్ థియేటర్లను బిగిస్తున్నారని పెంచి గతంలో వాడిన విద్యుత్ వాడకం సైతం కూడా చార్జీలు కట్టమని చెప్పడం రైతాంగం పై విద్యుత్ కుటుంబం వినియోగదారులపై భారం మోపిందని స్మార్ట్ మీటర్ల బిగించడం చార్జీలు వెంటనే తగ్గించాలని వాళ్లు నినాదాలు చేస్తూ బయటాయించారు .అనంతరం విద్యుత్ శాఖ ఏఈ కి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వినతి పత్రాన్ని అందించారు . కార్యక్రమంలో జనార్ధన్ నాగరాజు సిపిఐ ఎం కార్యకర్తలు మండల రైతులు విద్యుత్ వినియోగదారులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ చాముండేశ్వరి దేవి టెంపుల్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు రూరల్ మండలం ఎగువ కూర్మాయి గ్రామానికి చెందిన శ్రీ చాముండేశ్వరి దేవి టెంపుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆ ట్రస్ట్ చైర్మన్ రెడ్డి ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాముండేశ్వరి దేవి టెంపుల్ సేవ ట్రస్ట్ ఏర్పాటుచేసి మూడు సంవత్సరములు గడుస్తున్న సందర్భంగా అనాథలకు, పేదలకు అన్నదాన కార్యక్రమం చేయాలనే సంకల్పముతో మొగిలి శివాలయం అన్నదాన సత్రంలో సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇప్పటికే తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు, అనాథలకు, నిరుపేదలకు పేదలకు వస్త్ర దాన కార్యక్రమాలునిర్వహించామన్నారుగ్రామీణ పేద ప్రజలకు పలు ప్రజా సమస్యలపై పనిచేసి పరిష్కరించడం జరిగిందన్నారు. అనేకమందికి చట్టాలు హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించామని పేర్కొన్నారు. తమ ట్రస్టు తరపున భవిష్యత్తులో పట్టణ ,గ్రామీణ ప్రజలకు హెల్త్ క్యాంపులుతో పాటు మహిళలకు, చేతి వృత్తులు చేపట్టబోతున్నామని



వివరించారు.అదేవిధంగా ప్రజా శ్రేయస్సు కోసం దేవాలయాల అభివృద్ధికి తమ శ్రీ చాముండేశ్వరి దేవి ట్రస్టు అంకిత బావంతో పనిచేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బాల కార్మికులు బాల్య వివాహాలు నివారణ కోసం ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.భవిష్యత్తులో దాతల సహకారంతో మరెన్నో సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజ్యలక్ష్మి, సురేష్, నాగరాజు రైతులు పాల్గొన్నారు.

## సమస్యలపై వామపక్షాలు సబ్ కలెక్టర్‌రేట్ ముట్టడి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై వామ పక్ష పార్టీలు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం పాత బస్టాండ్ టవర్ క్లాక్ సెంటర్లో వామపక్షాల నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ స్పాట్ మీటర్లకు వ్యతిరేకంగా, స్పాట్ మీటర్లు బిగింపు ప్రక్రియను వెంటనే కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేస్తూ టవర్ క్లాక్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారుజ. సి.పి.యం. సి.పి.ఐ వామపక్షాల నాయకుల ఆధ్వర్యంలో సామాన్యలకు భారంగా మారబోతున్న విద్యుత్ స్పాట్ మీటర్లను వ్యతిరేకించండి - విద్యుత్ చార్జీల నిలువు దోపిడిని ఆపాలి - ప్రమాదకర స్పాట్ మీటర్లు రద్దు చేయాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శనగా బయలుదేరి ఆర్డిఓ కార్యాలయము ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.




"కలపాడు" పంచాయతీ....

వెంకటగిరి మండలం "కలపాడు" గ్రామ దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల్లో భూమిలేని పేద ప్రజలందరికీ పంచాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సి.పి.యం పార్టీ వెంకటగిరి ఏరియా కన్వీనర్ వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ వెంకటగిరి మండలం కలపాడు గ్రామ పరిధి సర్వే నెంబర్ 1 లో 1441.30 ఎ " సెంట్లు ప్రభుత్వ భూములున్నా భూమిలేని దళితులు, గిరిజనులు, ఇతర వెనకబడిన సామాజిక తరగతులకు ఇవ్వడంలో అలక్ష్యంగా ప్రదర్శిస్తున్నట్లు ఆరోపించారు. పేదలు ఈ భూముల్లోకి వెళితే కేసులు నమోదు చేస్తున్నారని రాజకీయ పలుకుబడి కలిగిన పెత్తందారులు ఆక్రమణలు చేస్తున్నా వాళ్ల జోలికి మాత్రం ఎవరు వెళ్లడం లేదన్నారు. అగ్రకుల పెత్తందారులు రాజకీయ పలుకుబడి కలిగినటువంటి ఎంపీటీసీ భర్త శంకరయ్య అనుచరులు సుమారు 45 ఎకరాల దాకా ఆక్రమణ చేసి ఉన్నారు. వీఆర్వో కబ్జాదారులకు మద్దతుగా ఉంటూ దళితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. వీఆర్వో పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్, టి. వెంకటరామిరెడ్డి, బి.వి రమణయ్య, పుట్టా శంకరయ్య గుర్రం రమణయ్య, ఆర్. శ్రీనివాసులు, అడపాల ప్రసాద్, బి. చంద్రయ్య, ఏంబేటి చంద్రయ్య, గండికోట మధు, వి.భాస్కర్ రెడ్డి, కుమార్, జి.శశి కుమార్, రమేష్, కె.నారాయణ, వై.సునీల్ చెంచు కృష్ణయ్య చెంచు రామయ్య, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యం

**- ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్**

**గూడూరు, మేజర్‌న్యూస్:** క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వల్లిపేడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దినేష్ తెలిపారు. సోమవారం చిల్లకూరు మండలంలోని చింతవరం, వల్లిపేడు పిహెచ్‌సిలలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ క్యాన్సర్‌పై ఆందోళన అవసరం లేదని మొదటి దశలోనే గుర్తించి తగిన వైద్యం చేయించుకుంటే నివారణ సాధ్యమవుతుందన్నారు. ప్రజల్లో ఈ వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించేందుకు ఈ పింక్ బస్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్




పరీక్షలు వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరంలో పిహెచ్‌సి వైద్యులు శిశంకర్, స్విమ్స్ వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి మృతిపై మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో సోమవారం



సాయంత్రం 6 గంటలకు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు త్రీవ దిగ్బంతి వ్యక్తం చేశారు, ఆయన మృతి అత్యంత బాధాకరమని ఎస్సీవి అన్నారు.



## అంగన్వాడీలకు పనిభారం తగ్గించాలి - కార్మిక సంఘాలు

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలపై కొత్త యాపులు తీసుకొచ్చి పనిభారం మోపి ఇబ్బందులకు గురి చేస్తున్నది అని అంగనవాడి కార్యకర్తలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్ టియు మూడు సంఘాలను వెంటనే, చర్చిలకు పిలవాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు గుడ్లూరు భారతి ఆధ్వర్యంలో పనిచేయని ఫోన్లు మాకొద్దు అని ఆఫీసుకు ప్రాజెక్టు మొత్తం ఫోన్లన్నీ కూడా ఇవ్వడం జరిగింది. అంగన్వాడీ వర్కర్లు నిత్యం లబ్ధిదారులతో మమేకమై పనిచేస్తున్న కనీస వేతనానికి నోచుకోలేదు. గర్భవతులను, బాలింతలను సేవలు అందిస్తున్నప్పటికీ అదన పునులు పెట్టి పనిచేయని ఫోన్లతో కొత్త యాప్ లలో గర్భవతులు , బాలింతలను , ఐదు సంవత్సరాలలో పిల్లలను యాపుల్లో పొందుపరచాలని తీవ్ర ఇబ్బందులకు అంగన్వాడీలను గురి చేస్తున్నారు. పనికిరాని ఫోన్లతో ఇన్ని ఇబ్బందులు ఉన్న కారణంగా సిఐటియు ఏఐటియుసి ఐఎఫ్టియు మూడు సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లన్నీ కూడా ఐసిడిఎస్ ఆఫీసుకు ఇచ్చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు ప్రాజెక్ట్ కార్యదర్శి స్వరాజ్ లక్ష్మి, కల్పన ,మణి శ్రీ, తనుజ ,సురేఖ ,పద్మ, జహీర్ పాల్గొన్నారు.

## స్మాట్ మీటర్లు వద్దే వద్దు




**సూళ్లూరుపేట మేజర్, న్యూస్:** సూళ్లూరుపేట సబ్ స్టేషన్ ఎదుట ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం స్మాట్ మీటర్లు వద్దే వద్దు అంటు నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభు త్వం పాలనలో స్మాట్ మీటర్లు పెట్టవద్దని వచ్చిన అధికారుల ను నిలదీ మండిని వినిక పోతే మీటర్లను పగల గొట్టమని శ్రీరంగ నీతులు చెప్పిన కూటమి నాయుకులు అధికారం లోకి వచ్చిన వెంటనే అదే స్మాట్ మీటర్లు పెట్టి సామాన్య మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరిచి వారి కష్టాన్ని ఆదానికి దోచి పెట్టిం దుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా స్మా ట్ మీటర్లు పెట్టడం సిగ్గు చేటు అని అన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాట గెలిచి గద్దెనిక్కిన తరువాత అంతా మా కోసమే అన్నా రీతిలో వ్యహారిస్తు ఆదానికి అమ్ముడు పోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్మాట్ మీటర్లు పిట్టే ఆలోచన మాని గతాన్ని గుర్తుకు తెచ్చుకుని ఆ నిర్ణయాన్ని మార్చుకోక పోతే మా నిరసన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. కార్యదర్శి సుదాకర్ రెడ్డి, ఏఐ టియు సి. జనరల్ సెక్రటరీ ఇలపా నాగేంద్ర, రమణయ్య, బాలు, వెంకట క్రిష్ణయ్య, చెంచమ్మ, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు వద్దు, పాత మీటర్లే ముద్దు

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో సిఐటియు, రైతు సంఘం. ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఎఈ .ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెట్టుకుంటే వినియోగదారులు జేబులకు చిల్లులు పడతాయని తెలియజేశారు. ఈ స్మార్ట్ మీటరు విలువ 9000/-రూ. గా ఉంటుందని దీనిని కూడా వినియోగదారుడు చెల్లించాలని. దీనిని బిల్లులో సర్దుబాటు చేస్తారని తెలియజేశారు. అలాగే మీకు కరెంట్ కావాలంటే ముందుగా మొబైల్ రీఛార్జ్ చేసినట్టుగా కరెంటు రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలియజేశారు. కరెంటు కు పగలు ఒక చార్జీ రాత్రి ఒక చార్జి ఉంటుందని తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం వినియోగదారులను మోసం చేసి ఆదానీ సంస్థకు దోచిపెడుతుందని మండిపడ్డారు. మీ ఇంటి వద్ద కరెంటు డిపార్ట్మెంట్ వారు మీ అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్ బిగిస్తే మీరు 100 కి ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసే అధికారం మీకు ఉంటుంది కావున ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగయ్య, రాంబాబు, వెంకటాద్రి, గిరి, మస్తాన్, రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# వర్షం నీరు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టండి

**- అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండండి - కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలో ఎక్కడా వర్షపునీరు రోడ్లపైకి రాకుండా కాలువల్లో సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం అధికారులతో నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, లోతట్టు ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తుగా కాలువల్లో పేరుకుపోయిన చేత, మట్టి తొలగించి వర్షపు నీరు, మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. నీరు నిలిచిన ప్రాంతాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని అధికారులను ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రతి రోజూ అన్ని వార్డుల్లో పాగింగ్ చేయాలని అన్నారు. లక్ష్మీపురం వద్ద ఏర్పాటు చేయనున్న కూడలి వివరాలను స్మార్ట్ సిటీ ఈఈ రవి కమిషనర్ కు వివరించారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, లలిత, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

## పలమనేరు క్రీడాకారిణి అక్షయకు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే అమర్



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరుకు చెందిన రగ్బీ క్రీడాకారిణి అక్షయకు పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. బీహార్ వేదికగా ఈ నెల 9,10 తేదీలలో జరిగిన ఏషియా రగ్బీ ఎమిరేట్స్ అండర్-20 ఛాంపియన్షిప్ లో చిత్తూరు జిల్లా పలమనేరు శ్రీనగర్ కాలనీకి చెందిన నర్రా సురేష్, శ్రీదేవిల కుమార్తె అక్షయ రగ్బీ క్రీడాకారిణి భారత జట్టు తరపున ఆడి కాంస్య పతకం సాధించింది. ఇది ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఛాంపియన్షిప్ లో ఆమె కనబరిచిన ప్రదర్శన క్రీడల పట్ల ఆమెకు ఉన్న ఆసక్తిని కనబరుస్తున్నదన్నారు. పట్టుదల, కఠోర శిక్షణ, ప్రతిభకు నిదర్శనంగా నిలిచిన అక్షయ నేటి యువతరానికి ఆదర్శమని భవిష్యత్తులో మరింత అత్యుత్తమంగా రాణించి ఈ ప్రాంతానికి పేరును తీసుకురావాలాని కోరుతూ ఆమెకు ప్రత్యేక అభినందనలను తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా అక్షయను ప్రోత్సహించి ఆమె ఎదుగుదలకు కృషి చేసిన వారి తల్లిదండ్రులకు సైతం ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# దౌర్జన్యాలతో అరాచకాలతో రాష్ట్రంలో పాలన గాడి

**- గంజాయి రాజ్యమేలుతోంది**
**- ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్**



**వాకాడు, మేజర్ న్యూస్:** ప్రశాంతంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిప్పటి నుంచి పాలన అన్నాయాలు, దౌర్జాన్యాలతో గాడి తప్పిందని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం వాకాడు ఎంపీపీ కార్యాలయంలో స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో జీవించాల్సిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వంలో అక్రమాలు, దౌర్జాన్యాలు, రౌడీయిజం, దందా, గంజాయి అమ్మకాల నాయకులతో సహజీవనం' చేయాల్సిన దౌర్భాగ్యం పట్టిందన్నారు. అంతెందుకు తాను ఉంటున్న గూడూరులోనే' విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు, మద్యం విక్రయాలు, గంజాయి అమ్మకాలతో రౌడీలు రెచ్చిపోయి వారి ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇలా చేస్తున్న వారిని ఖండించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధి వారి పుట్టినరోజు వేడుకల్లో ఎంచక్కా పాల్గొని మరి వారిని ప్రోత్సహించడం దేనికి సంకేతమే కూటమి నేతలు చెప్పాటన్నారు. వారిని అలా ప్రోత్సహించడంతో కూటమి నేతలకు చెందాల్సిన సుంకాలు చెందుతున్నాయని మురళీధర్ విమర్శించారు. ఈ తప్పు ఫలాన వ్యక్తి అనడంకన్నా ముమ్మాటికి పాలక పక్షానిదేనన్నారు. హుందాతనంతో రాజకీయాలు చేయాలేతప్ప ప్రతి నిత్యం నయానో, భయానో ప్రజలను భయపెట్టి దిగజారుడు రాజకీయాలు చేయడం: మంచిదికాదని మురళీధర్ కూటమి నేతలపై మండిపడ్డారు. పులివెందులో పోలింగ్ బూత్లను ఊరికి దూరంగా మార్చడం విచారకరమన్నారు. ఈయన వెంట వైఎస్సార్సీపీ సీనియర్ నేత కొడవలూరు దామోధర్రెడ్డి, కల్లూరు, జువ్వినట్టు సర్పంచులు, డి భాస్కర్రెడ్డి, ఎస్ మధురెడ్డి, మాజీ ఎంపీపీ డి మధురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయండి

**-బాధితురాలు ముని రాజమ్మ వేడుకలు**



**తిరుపతి సిటీ, మేజర్న్యూస్:** అమెరికాలో ఉన్న తమ పిల్లల సౌకర్యార్థం ఇల్లు నిర్మాణంకై రంగంపేటలో తమ సొంత ఆస్తి అమ్మి తిరుచానూరు సమీపంలోని మామిడి కాయల మండి వద్ద లక్షలు వెచ్చించి తాను కొనుగోలు చేసిన 30 సెంట్ల భూమిని కబ్జా చేసి ఇబ్బందికి గురి చేస్తున్నారని రంగంపేట వాసి, ప్రస్తుతం తిరుపతిలో కాపురం ఉంటు న్న ముని రాజమ్మ వాపోయారు. సోమవారం తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ బిడ్డల నివాసం కోసం వారు పంపిన డబ్బుతో సర్వేనెంబర్ 250 /2 పి1లో 30 సెంట్లు భూమి రాజారాం వారి సోదరి వద్ద 2017లో భూమిని కొనుగోలు చేశామన్నారు. రెండు సంవత్సరాల తర్వాత ఆ భూమిలో నిర్మాణం చేప ట్టేందుకు వెళితే టిడిపి నేతలు జెబి.శ్రీనివాసులు, గణపతి నాయుడు, భాస్కర్ రెడ్డి, తమను అడ్డుకొని ఈ స్థలం మాదంటూ దౌర్జన్యం చేశారని, ఈ భూమిలోకి వస్తే చంపి పాతేస్తామంటూ అధికారంలో తమ పార్టీ ఉందని, తాము చెబితే మంత్రులు వింటారని నువ్వు ఏమి చేయలేవని దౌర్జన్యం చేసి బెదిరించారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశా మన్నారు. అంతేకాక అప్పటినుండి గవర్నర్ కు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్కు ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరానన్నారు. చంద్రబాబు తక్షణం స్పందించి చంద్రగిరి ఎమ్మెల్యే నానితో చెప్పి మన పార్టీకి చెందిన మాజీ సర్పంచి వేణుగోపాల్ రెడ్డి భార్య ముని రాజమ్మ. ఆమె స్థలం ఆక్రమణ పై విచారించి ఆమెకు న్యాయం చేయాలని సూచించడం జరిగిందన్నారు. అప్పటినుండి రెండు సంవత్సరాలగా తిరుగుతున్న ఎమ్మెల్యే నాని చేస్తాను పో అంటూనే తిప్పి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్పీకి తెలిపినా న్యాయం జరగలేదని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,జిల్లా కలెక్టర్,పోలీస్ అధికారులు స్పందించి..తమ భూమి ఆక్రమణపై చట్టపరంగా విచారణ చేసి కబ్జాదారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 188 అర్జీలు
## జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, డి ఆర్ ఓ నరసింహులు, లీగల్ సెల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్మండ్ తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

### శాఖల వారీగా అర్జీల వివరాలు

రెవెన్యూ -108, సివిల్ సప్లై - 1, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ - 5, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 10, పోలీస్ - 14, పంచాయతీ రాజ్ - 16, రూరల్ పావర్టీ - 3, రూరల్ డెవలప్మెంట్ - 7, స్కూల్ ఎడ్యుకేషన్ - 8, ఏ పీ ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ - 2, ఏపీఎస్ఆర్టీసీ - 1, మెడికల్ ఎడ్యుకేషన్ - 1, హౌసింగ్ - 1, ఏపీ ఎస్పీడీసీఎల్ - 2, నేషనల్ హైవేస్ - 1, పబ్లిక్ హెల్త్ - 2, టీటీడీ - 1, స్కిల్ డెవలప్మెంట్ - 1, అనిమల్ హస్బెండరీ -1, వాటర్ రిసోర్సెస్ - 1, బీసీ వెల్ఫేర్ - 1, ఫిషరీస్ -1 వెరసి మొత్తం 188 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# కుప్పం వైసిపి మున్సిపల్ అధ్యక్షుడుగా ఎస్.డి.హాఫీజ్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మునిసిపాలిటీలో ఎమ్మెల్సీ భరత్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నూతన కార్యవర్గ సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త, చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో వైఎస్ఆర్సిపి మున్సిపల్ అధ్యక్షులుగా ఎస్ డి హాఫీజ్ ,ఉపాధ్యక్షులుగా ఎం.ఆర్ మోహన్ రామ్ ,మునిరాజు, జనరల్ సెక్రటరీ లుగా విజయ్ కుమార్ ,రాజ్ కుమార్,నాగరాజులు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఎన్నుకున్నారు.వారందరికీ ఎమ్మెల్సీ భరత్ సుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా వైఎస్ఆర్ సీపీని సంస్థాగతపరంగా బలోపేతం చేసేం దుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ భరత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మణి, భాగ్యరాజు మరియు ముఖ్యఅతిథిగా కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ గారు పాల్గొన్నారు. మరుదు సోదరుల త్యాగం అనిర్వచనీయం

# ఆంధ్ర ప్రదేశ్ అగుముడియార్ తుళువ వెల్లలార్ అసోసియేషన్ అధ్యక్షులు బుల్లెట్ సురేష్



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** భారత దేశపు తొలి స్వాతంత్ర్య పోరాట వీరులు శివగంగై రాజ్యా నికి చెందిన మరుదు సోదరుల విగ్రహావిష్క రణ కార్యక్రమాన్ని ఈనెల 13వ తేదీ గంగినేని చెరువు సమీపంలో ఏర్పాటు ఆంధ్ర ప్రదేశ్ అగుముడియార్ తుళు వ వెల్లలార్ అసోసియేషన్ అధ్యక్షులు బుల్లెట్ సురేష్ తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనేక దేశాధిపతులను కలిసి, సైనిక శక్తిని పెంచి, 1780 జూలైలో మరుదు పాండ్యుల సైన్యం శివగంగై సీమను నవాబుల నుండి స్వాధీనం చేసుకుని, 1780 నుండి స్వతంత్ర ప్రజా పాలనను స్థాపించిన మరుదు పాండ్యులు, నాటి నుండి ప్రజలకు అవసరమైన ప్రతి పనిని అత్యంత శ్రద్ధతో నిర్వహిస్తూ వచ్చారని, పరిపాలనలో ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా నిలిచారని, 1780 నుండి 1801 వరకు శివగంగై ప్రాంతాన్ని 21 సంవత్సరాల పాటు ఉత్తమంగా పాలించిన మహారాజులు మరుదు పాండ్యుల గురించి ఉన్న అనేక చారిత్రక నిజాలు, తమిళుల కళ్లకు పడకుండ, కాలప్రవాహంలో కనుమరుగైపోయాయని.తనను నమ్ముకున్న స్నేహితుడు ఊమై దొరకి రక్షణ కల్పించడం కోసం ప్రాణాల సైతం అర్పించారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బుల్లెట్ సురేష్ తనయుడు అప్పు, కార్పొరేటర్ శ్రీకాంత్, మొదలియార్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల మందులు అందజేత

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో నులిపురుగుల మందులను వైద్యశాఖ సిబ్బంది అందజేశారు. ఈ మేరకు సోమవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.పద్మావతమ్మకు అల్బెండ జోల్ మాత్రలను అందజేశారు. నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన, తిరిగి ఆగష్టు 11వ తేదీన పిల్లల ఆరోగ్య భద్రతలో భాగంగా ఏడాది వయస్సు నుంచి 19 ఏళ్లలోపు పిల్లల కు ఈ మందులను అందజేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థినుల కోసం మందులను అందజేసి నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# గృహాలకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు ఏర్పాటు ఆపాలి

**సత్యవేడు మేజర్ న్యూస్:** గృహాలకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు ఏర్పాటును ఆపాలని తిరుపతి జిల్లా సత్యవేడు సిపిఎం మండల కార్యదర్శి రమేష్ కోరారు. ఇండ్లకు స్మార్ట్ విద్యుత్ మీటర్ల ఏర్పాటు నిరసిస్తూ సోమవారం స్థానిక విద్యుత్ ఆపరేషన్ సెక్షన్ కార్యాలయం వద్ద సిపిఎం



ఆధ్వర్యంలో పలువురు గృహ వినియోగదారులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గృహాలకు సంబంధించి పాత మీటర్లనే కొనసాగించాలి తప్ప స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం దారుణమన్నారు. దీనివల్ల నిరుపేద వర్గాలకు విద్యుత్తు చార్జీలలో అదనపు భారం పడుతుంది అన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లను తొలగించాలన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వల్ల విద్యుత్ నియంత్రణ మండలి ప్రీ పెయిడ్ పద్ధతి వసూలుకు,దీనికి అయ్యే ఖర్చు ఒకేసారి గాని, నెలవారీగాని వసూలు చేయడానికి నిబంధనలను మార్చింది అన్నారు. దసలవారీగా ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. పైగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం పూనుకుంటున్నట్లు ఆరోపించారు.తదనంతరం దీనిపై స్థానిక సబ్ ఇంజనీర్ రవికి సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మురళి కృష్ణయ్య, మునస్వామి,రాము,అమల్ రోస్కిన్ సుశీల,లక్ష్మీ, పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై అవగాహన




**చిత్తూరు(క్రైం),(ఆగస్టు 11):** చిత్తూరు పట్టణంలోని అపోలో మెడికల్ కాలేజీలో సోమవారం నషాముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం భాగంగా డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వన్ టౌన్ సీఐ మహేశ్వర్ పాల్గొని మాట్లాడు తూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలపై ఆయన వివరంగా చర్చించారు. మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజాన్ని కూడా దెబ్బతీస్తాయని ఆయన హెచ్చరించారు.డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు, చదువుపై దుష్ప్రభావం, ఆర్థిక నష్టం, నేర కార్యకలాపాల వైపు మళ్ళే ప్రమాదం ఉందని సీఐ వివరించారు. అలాగే, ఇంట ర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవస రాన్ని తెలియజేస్తూ సైబర్ క్రైమ్ పద్ధతులు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసా లు, ఫిషింగ్, సోషల్ మీడియా మోసాలు, డేటా దుర్విని యోగం వంటి అంశాలను ఉదాహరణలతో వివరిస్తూ, వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో (పాస్) ఎన్జీవో ప్రతినిధి ప్రతిమ మాట్లాడుతూ..., యువత మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండి, ఇతరులను కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. డిసేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు కూడా పాల్గొని, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత పాత్ర ముఖ్యమని గుర్తుచేశారు.అపోలో మెడికల్ కాలేజీ ఫ్యాకల్టీ సిబ్బంది, 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సమయంలో "నషాముక్త్ భారత్" ప్రతిజ్ఞను అందరూ స్వీకరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఇతరులను కూడా దూరంగా ఉండేలా ప్రేరేపించేందుకు ప్రతీ ఒక్కరూ కట్టుబడతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం నింపగా, భవిష్యత్‌లో సురక్షితమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని ప్రతీ ఒక్కరూ నిర్ణయించుకున్నారు.

# చిత్తూరు శివార్లలో డ్రోన్ సర్వే..

## బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** చిత్తూరు పట్టణంలో నేర నియంత్రణ, చట్టం-సమాధా నం పరిరక్షణ, మరియు ప్రజా భద్రత కోసం పోలీసులు ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం చిత్తూ రు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివార్ల ప్రాంతాల్లో డ్రోన్ సర్వే నిర్వహించారు. డ్రోన్ ద్వారా సాంబయ్య కండ్రిగ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సమయంలో ఒక అనుమానాస్పద దృశ్యం పోలీసుల దృష్టికి వచ్చింది. డ్రోన్ కెమెరా ఫుటేజ్‌లో, చెట్ల నీడలో ఒక మోటార్ సైకిల్ నిలిపివుంచి, ఇద్దరు వ్యక్తులు అక్కడే కూర్చుని ఉన్నట్లు గమనించారు. ఆ దృశ్యం ఆధారంగా వెంటనే అక్కడికి పోలీసు బృందం చేరుకుంది. సమీపానికి వెళ్ళి తనిఖీ చేయగా, వారు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్నట్లు తేలింది. ఇది చట్టపరంగా నిషేధింప బడిన "ఓపెన్ డ్రింకింగ్" నేరానికి చెందుతుందని గుర్తించి, వారిని తక్షణమే అదుపులోకి తీసుకున్నా రు.తదుపరి, మోటార్‌సైకిల్ రిజిస్ట్రేషన్ మరియు



సంబంధిత రికార్డులను సవివరంగా పరిశీలించగా, రికార్డులు ధృవీకరించిన అనంతరం, వారిద్దరిపైనా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించినందుకు కేసు నమోదు చేశారు. పోలీసుల ఈ చర్య స్థానికులలో చర్చ నీయాంశమైంది. ఈ ఆపరేష న్‌లో చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ మహేశ్వర్ నాయకత్వంలో డ్రోన్ ఆపరేటర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ మాట్లాడుతూ...., "ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించడం కేవలం చట్టవిరు ద్ధమే కాకుండా, సామాజిక శాంతి భద్రతకు కూడా హాని కలిగిస్తుంది. ఈ తరహా చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు" అని తెలిపారు.డ్రోన్ సాంకే తికత వినియోగం ద్వారా, పోలీసులు దూరప్రాంతాలు, పొదలు, చెట్లు ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, మరియు సులభంగా చేరుకోలేని ప్రాంతాలను కూడా సులభంగా పరిశీలిస్తున్నారు. ఇది చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పారు.

# ప్రజా ప్రభుత్వ పాలనలో హామీలన్నీ అమలు: ఎమ్మెల్యే పాశిం

## పీఏసిఎస్ చైర్మన్ కస్తూరయ్య, డైరెక్టర్ల పట్టాభిషేకం



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రజా ప్రభుత్వ పాలనలో ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. సోమవారం పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన చిట్టమూరు పిఏసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. జగన్ నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రజలను వంచించాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మఒడి అని చెప్పి కేవలం ఒక్కరికే అందజేసి మోసం చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో తల్లికి వందనం ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు అందజేశామన్నారు. 4వేల ఫించనును ఒకే సారి పెంచారన్నారు.



అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5వేలు జమ చేసిందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు,పదవులు వస్తాయన్న ఎమ్మెల్యే రైతు నాయకుడిగా,పార్టీ కోసం అంకితభావంతో కష్టపడి పనిచేసిన కస్తూరయ్య ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం కట్టుబడి పని చేస్తుందని చిట్టమూరు, మల్లాంలతో పాటు చిట్టేడు పిఏసిఎస్ పదవులను బీసీలకు కేటాయించడం ఇందుకు నిదర్శనమన్నారు. చైర్మన్‌గా కస్తూరయ్య, డైరెక్టర్లుగా నరమాల మోహనయ్య, కంటేపల్లి వెంకట రమణయ్య (దేవుడు) లను శాలువాలు,పూలమాలతో సన్మానించి, సత్కరించారు.పలువురు వక్తలు కస్తూరయ్య సమర్థతపై ప్రశంసించారు.అంతకుముందు చిట్టమూరు బీసీ కాలనీ నుండి పీఏసీఎస్ కార్యాలయం వరకు ఎడ్లబండిపై ఊరేగింపుగా తప్పెట్లు, తాళాలు,బాణాసంచా వేడుకల నడుమ పెద్దయత్తున పూలవర్షం కురిపిస్తూ ర్యాలీ నిర్వహించారు. క్రేన్ సాయంతో గజమాలతోఎమ్మెల్యేను సన్మానించి సత్కరించారు. రైతు నాయకుడు గుండుబోయిన కస్తూరయ్య, డైరెక్టర్లు మోహనయ్య, వెంకటరమణయ్యల పట్టాభిషేకానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, రాష్ట్ర రైతు కార్యదర్శి శివకోటారెడ్డి, మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ, మాజీ ఎంపీపీ యల్లసిరి మంజులమ్మ, తెదేపా మండల కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, నాయకులు మధురెడ్డి, వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి, మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, కామిరెడ్డి సునీల్ రెడ్డి, బసివి రెడ్డి కృష్ణారెడ్డి, ఆరూరు గిరిబాబునాయుడు, షేక్ రషీద్, దొడ్డగ వెంకట రమణయ్య, సుంకర కృష్ణయాదవ్, కాపులూరు చెంచురామయ్య ఆచారి, కల్లూరు మణి, బందిలి అంకయ్య, శివారెడ్డి, బషీర్, కోట, వాకాడు, గూడూరు, చిట్టమూరు మండలాల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎస్సై చిన్న బలరామయ్య, అధికారులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

## నేడు, రేపు డిపోల వద్ద ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ధర్నా

**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రజారవాణా శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల ఎదుట కార్మికులు ధర్నాలు నిర్వహించినట్లు నేషనల్ మజ్దూర్ యూని యన్ జిల్లా సెక్రెటరీ బిఎస్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.



బిఎస్ బాబు మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, వేతన సవరణ ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తయినందున వెంటనే ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలించడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం ద్వారానే లేదా ప్రజా రవాణా శాఖ ద్వారా కొనుగోలు చేసి నడపాలన్నారు. గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న సమస్యలపై చర్చించి వెంటనే అధికారులు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. కావున అన్ని డిపోల ఎదుట నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికులందరూ మంగళవారం బుధ వారం రెండు రోజులపాటు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని కావున కార్మికులందరూ ధర్నాకు హాజరుకావాలని అన్ని డిపోల ఎదుట ఆయా డిపోల అధ్యక్ష కార్యదర్శులతో పాటు యూనియన్ కార్మికులు పాల్గొనని జయప్రదం చేయాలని బిఎస్ బాబు కోరారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్ అప్రజాస్వామికం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రథసారథి రాహుల్ గాంధీ అరెస్టును శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి అష్ట వ్యతిరేకంగా



నిరసన కార్యక్రమం తెలియజేశారు. కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేశారు. వారు మాట్లాడు తూ పార్లమెంట్ ప్రతిపక్ష నేత, యువ నేత రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామికం ప్రతిపక్షాలు గొంతునొక్కడిమే అని శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, నాగరాజు, మహేష్,తరుణ్, సారధి, చరణ్, అభి పాల్గొన్నారు.

# యువకుడికి దేహశుద్ధి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన యువకుడికి ఓ యువతి దేహశుద్ధి చేసింది. ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఓ యువతిని గత పది రోజులుగా ఓ యువకుడు వేధిస్తున్నాడు. దీంతో ఆ యువతి ఓపికతో వేచి చూసిన యువతి వేధింపులు తాలలేక సోమవారం యువకుడిని రోడ్డుపై అందరూ చూస్తుండగా చెప్పుతో కొట్టి దేహశుద్ధి చేసింది. ప్రజలు సైతం ఆ యువకుడి వికృత చేష్టలకు యువతి తగిన గుణపాఠం చెప్పిందని అభినందించారు.

# 16న స్థానిక ఆలయాల్లో గోకులాష్టమి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** టిటిడి స్థానిక ఆలయాల్లో ఆగష్టు 16వ తేదీన శనివారం గోకులాష్టమి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుచానూరులో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వున్న శ్రీకృష్ణ స్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా ఉదయం శ్రీ కృష్ణస్వామివారి మూలవర్లకు అభిషేకం, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. తరువాత గోపూజ, గోకులాష్టమి ఆస్థానం జరుగనుంది. అదేవిధంగా ఆగష్టు 17న ఉట్లోత్సవంను పురస్కరించుకొని స్వామి వారికి స్నపన తిరుమంజనం, ఊంజల్‌సేవను చేపడుతారు. సాయంత్రం ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. గోవిందరాజస్వామివారి ఆలయంలో తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా సాయంత్రం శ్రీకృష్ణ స్వామివారికి అభిషేకం, పురాణ పఠణం, ఆస్థానం నిర్వహిస్తారు. నారాయణవనంలో నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం, శుద్ధి నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ కృష్ణ స్వామివారికి గోకులాష్టమి ఆస్థానం, నివేదన నిర్వహించారు. ఆగష్టు 17వ తేదీ ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం, శ్రీ కృష్ణస్వామివారి వీధి ఉత్సవం, సాయంత్రం గోపూజ, ఉట్లోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.

**కార్వేటినగరంలో...** కార్వేటి నగరంలోని రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, ప్రత్యేక అభిషేకం, తదుపరి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ఆస్థానం, నివేదన చేపడుతారు. ఆగష్టు 17వ తేదీన ఉట్లోత్సవం సందర్భంగా ఉదయం సుప్రభాతం, తోమల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఉత్సవర్లకు సమర్పణ, సాయంత్రం గోపూజ, ఉట్లోత్సవం , రాత్రి తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ రెండు రోజుల్లో టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

## చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ రాజశేఖర రాజు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:**

స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 45 ఫిర్యాదులు స్వీకరించినట్లు చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ రాజశేఖర్ రాజు అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ రాజశేఖర్ రాజును డి.టి.సి డిఎస్పీ రాంబాబులను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట




ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని అడిషనల్ ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

# విద్యార్థుల హక్కులు కాలరాస్తే ఖబడ్దార్




**తక్షణమే విద్యార్థి సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి**

**లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తాం**

**సమస్యలపై పోరాడాలి చెప్పిన**

**యువగళం పిలుపు ఏమైంది లోకేష్ అన్నా..**

**కూటమి ప్రభుత్వంపై విద్యార్థి సంఘాల కన్నెర్ర**

**లోకేష్ దిష్టిబొమ్మ దగ్గానికి యత్నం...ఉద్రిక్తత...అడ్డుకున్న పోలీసులు**





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కూటమి ప్రభుత్వం విద్యార్థి సంఘాల హక్కులను కారలాస్తే... ఊరుకునే ప్రసక్తి లేదంటూ ఖబర్దార్ అని విద్యార్థి సంఘాల నేతలు కన్నీరు చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘాల నాయకులు ఎస్వీయూ నుంచి టౌన్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి లోకేష్ దిష్టిబొమ్మ దగ్నానికి యత్నించారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతారణం నెలకొంది. వందల సంఖ్యలో పోలీసులు అక్కడికి చేరుకుని విద్యార్థి నాయకులను నేలపై ఈడ్చుకుంటూ దిష్టిబొమ్మ దగ్నం కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. పోలీసులు, విద్యార్థి సంఘాల నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని మంటగలిపే నిర్ణయాలు తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని, పాఠశాలలు, కళాశాలలో మౌళిక వసతులు, విద్యారంగానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించినందుకు విద్యార్థి సంఘాలపై ఆంక్షలు విధిస్తూ బ్రిటీష్ పాలనను తలపించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్పొరేట్ విద్యను ప్రోత్సహించేందుకు కూటమి కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు నేటి విద్యా శాఖ మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మనం అందరం కలిసి రాక్షస ప్రభుత్వాన్ని ఓడిద్దాం అని పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాలుకు ఎన్నికలు నిర్వహించే బాధ్యత నాదే...అంటూ ప్రగల్భాలు పలికారు. నేడు అధికారంలో వచ్చిన వెంటనే విద్యార్థుల సమస్యలకు పరిష్కరం చూపకపోగా, ప్రశ్నిస్తున్న వారిపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో సమస్యలు పై, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీపై పోరాడుతున్న వామపక్ష, ప్రజాతంత్ర విద్యార్థి సంఘాలును విద్యాలయంలో వెళ్లకుండా అడ్డుకట్ట వేసే ఉత్తర్వులు ఇవ్వడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులుపై పోలీస్ దాడి చేయడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఉత్తర్వులు రద్దు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అక్బర్, రవి, వినోద్, అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్, విష్ణు, వినయ్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షకార్యదర్శులు శివబాలాజీ, కుమార్, నల్సా రాష్ట్ర అధ్యక్షులు సుందర్, పీడీఎస్ఓ నాయకురాలు స్రవంతి, పీడీఎస్యూ కార్యదర్శి లోకేష్, ఏఐఎస్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రంజిత్, చిన్న, విద్యార్థి సంఘాల నాయకులు శివ, మల్లి, తిరుమలేష్ పాల్గొన్నారు.

---

# ఒరేయ్ ఆజామూ లగెత్తరో... పోలీసుల డ్రోన్ వచ్చేసింది

**మందుబాబులు పరుగో పరుగు**

**నాయుడుపేట లో పోలీసుల డ్రోన్ నిఘా**

**వ్యవస్థ పటిష్టం అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి**

**గంజాయి, పేకాట, బహిరంగ మద్యంపై డ్రోన్లతో నిఘా**

**పట్టణ శివారుల్లో డ్రోన్లతో నిర్మానుష్య ప్రాంతాల్లోనూ గస్తీ**

**నాయుడుపేట లో డ్రోన్ల ద్వారా పోలీసులు నిఘా...**

**పటిష్ట బందోబస్తు**

**నాయుడుపేట,మేజర్ న్యూస్** శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఆధునిక సాంకేతికతను నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి వినియోగిస్తున్నారు. పగలు,రాత్రి



వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా రైల్వే ట్రాక్‌లు, నిర్మానుష్య ప్రాంతాలు, పట్టణ శివార్లలోగంజాయి వినియోగం, పేకాట, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్లతో ప్రత్యేక పెట్టారు నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డ్రోన్ సాంకేతికతను విరివిరిగా ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. దీని సాయంతో నాయుడుపేట శివార్లలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిగుండెల్లో రైళ్ల పరిగెత్తిస్తున్నారు . నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు, సీఐ బాబి. సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, నాయుడుపేట సబ్ డివిజన్ డిఎస్పీ ఆధ్వర్యంలో నాయుడుపేట అర్బన్ సీఐ బాబి ఎస్సై దారం ఆదిలక్ష్మి సిబ్బందితో కలిసి నాయుడుపేట పట్టణం శివారుల్లో డ్రోన్ ద్వారా నాయుడుపేట పరిసరాలలోని ఐసోలేటెడ్ ప్రాంతాలలో ఓపెన్ డ్రింకింగ్, ఈవ్ టీజింగ్, గంజాయి తాగడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై మరియు చెడు నడవడిక కలిగిన వ్యక్తుల ఉక్కు పాదం మోపారు. ఈ సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ చేస్తున్నారు.

## తాగుబోతుల వీరంగంపై నిఘా

కొందరు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ.. అటువైపు వెళ్లే వారికి అసౌకర్యం కలిగిస్తుంటారు. ఇలాంటి వారికి చెక్ పెట్టడంలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో సోమవారం నాయుడుపేట పట్టణం శివారుల్లో డ్రోన్ ద్వారా నాయుడుపేట పరిసరాలలోని ఐసోలేటెడ్ ప్రాంతాలలో ఓపెన్ డ్రింకింగ్, ఈవ్ టీజింగ్, మద్యం,గంజాయి తాగడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై మరియు చెడు నడవడిక కలిగిన వ్యక్తుల ఉక్కు పాదం మోపారు.ఈ డ్రోన్ల సహాయంతో అనుమానిత ప్రాంతాలను సులువుగా గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకుంటున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని, బైక్‌లతో విన్యాసాలు చేసే యువతను అదుపులోకి తీసుకుంటున్నారు.






---

# కాలనీల్లో సమస్యల తిష్ఠ..

**చిత్తూరు సత్యనారాయణపురం రోడ్డు పోస్టల్ కాలనీ**

**కొంగరెడ్డిపల్లిలో రోడ్డు, మాన్వోలు సమస్య.. పిల్లలకు, పెద్దలకు ప్రమాదం..**





**చిత్తూరు(అర్బన్),మేజర్ న్యూస్** చిత్తూరు నగరంలోని సత్యనారాయణపురం రోడ్డు పోస్టల్ కాలనీ కొంగరెడ్డిపల్లిలో కాలనీ ప్రజలు గత కొద్ది రోజులుగా రోడ్డు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడిన ప్రతిసారీ ఈ కాలనీలోని ప్రధాన రహదారిపై నీరు చేరి, మట్టితో కలిసిపడి బురద మయమవుతుంది. ఈ పరిస్థితుల్లో స్కూల్ కు వెళ్లే చిన్న పిల్లలు, ఉద్యోగాలకు వెళ్లే పెద్దలు సురక్షితంగా ప్రయాణించడం కష్టసాధ్యమవుతోంది. కాలనీలో ఇటీవల కొత్త రోడ్డు వేసినా, పక్కనే ఉన్న కాలువలకు మాన్వోలు పూర్తిగా అమర్చలేదు. ఫలితంగా, కొన్ని చోట్ల మాన్వోలు లేకపోవడంతో రహదారిపై పెద్ద గుంతల మాదిరిగా తెరుచుకుని ఉన్నాయి. పగలు కొంతమేరకు కనిపించినా, రాత్రి వేళల్లో వీటిని గుర్తించడం కష్టమవుతోంది. ఈ కారణంగా సైకిల్, బైక్ లేదా నడిచే వారెవరైనా జారి పడే ప్రమాదం ఉంది. ప్రత్యేకంగా పిల్లలు స్కూల్ కు వెళ్లే సమయంలో, సైకిల్ పై వెళ్తూ ఈ గుంతల్లో పడే ప్రమాదం ఎక్కువ. వర్షం పడిన తర్వాత కాలువల్లోని మురికి నీరు రోడ్డుపైకి చేరడంతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. పక్కనే ఇళ్లు ఉన్నప్పటికీ, నీరు వాసనతో మరియు దోమల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరికొన్ని చోట్ల పూర్తిగా మాన్వోలు లేకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీ ప్రజలు పలుమార్లు ఈ సమస్యను సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదు. “ప్రతిరోజూ మా పిల్లలు ఈ రోడ్డులోనే స్కూల్‌కి వెళ్తున్నారు. వర్షం పడితే బురదలో జారి పడే ప్రమాదం ఉంది. రాత్రివేళల్లో మాన్వోలు లేకపోవడం వల్ల బైక్ పై వెళ్తే ప్రమాదం తప్పదు” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ నివాసితులు తక్షణమే మాన్వోలు అమర్చడం, కాలువల శుభ్రత, రోడ్డు మర మ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ అధికారు లను కోరుతున్నారు. సమస్య పరిష్కరించకపోతే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. సత్యనారాయణపురం రోడ్డు పోస్టల్ కాలనీ ప్రజల ఆకాంక్ష సురక్షితమైన రహదారి, సక్రమమైన మాన్వోలు, శుభ్రమైన కాలువలు. ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తక్షణమే తీసుకోవాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.